మన మీ.. వార్త
ప్రతి అక్షరం... ప్రజల కోసం

TGBIL/25/A0512

ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం

ఆదివారం
20 సెప్టెంబర్ 2026
పేజీలు : 6

@mvaartanews
www.mivaartanews.com


# అంకంపాలెంలో ఉచిత మెడికల్ క్యాంప్ ప్రారంభించిన సర్పంచ్ మోకాళ్ళ గురుమూర్తి పట్వారీగూడెం పీ హెచ్ సి డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

**దమ్మపేట సెప్టెంబర్ 19 వనమాల శ్రీనివాసరావు:** అంకంపాలెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉచిత మెడికల్ క్యాంప్ సర్పంచ్ మోకాళ్ళ గురుమూర్తి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. సర్పంచ్ మోకాళ్ళ గురుమూర్తి మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న వైద్య సేవలను అందరూ వినియోగించాలని తెలిపారు. పట్వారీగూడెం పీ హెచ్ సి డాక్టర్ వెంకట ప్రకాష్ మాట్లాడుతూ సమగ్ర ఆరోగ్య పరీక్షా శిబిరం ద్వారా వైద్య పరీక్షలు, మందులు ఉంచితంగా అందించడం జరుగుతుందనీ తెలిపారు. ప్రజల ఆరోగ్యమే మా లక్ష్యం అని అందుకే ఇటువంటి వైద్య సేవలు ప్రజల వద్దకే వచ్చి ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఇటువంటి వైద్య సేవలను గిరిజన ప్రాంత ప్రజలు సద్వినియోగం చేయాలని కోరడం జరిగింది.. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు వాడే వెంకటరావు, నందిగాం గౌతశీ, సోయం ముత్యాలరావు, వైద్య సిబ్బంది ఊకె బద్రమ్మ, విజయలక్ష్మి, ఆశాలు పద్మ, నాగమణి, పంచాయతీ కార్యదర్శి పృధ్వీ, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..



# ఎనిమిదేళ్ల నిరీక్షణకు తెర.ఇమామ్‌కు ఆర్‌డఆర్ పరిహారం.

- సింగరేణి భూసేకరణలో మహమ్మద్ ముంతాజ్ అన్సారీకి న్యాయం.
- పరిహారంతో పాటు ఇంటి స్థలం.. సహకరించిన సామాజిక కార్యకర్త యాదాల శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు.
- కొమ్మేపల్లి ఆర్‌డఆర్ వ్యవహారంపై కొనసాగుతున్న ప్రశ్నలు.


**సత్తుపల్లి సెప్టెంబర్ 19 మీ వార్త ఆర్ సి:** సత్తుపల్లి సింగరేణి భూసేకరణలో భూనిర్వాసితులకు అందాల్సిన ఆర్‌డఆర్ ప్రయోజనాల కోసం దాదాపు ఎనిమిదేళ్లుగా ఎదురుచూస్తున్న కొమ్మేపల్లి మసీదు ఇమామ్ మహమ్మద్ ముంతాజ్ అన్సారీకి ఎట్టకేలకు న్యాయం జరిగిందని తెలిపారు. తనకు ఆర్‌డఆర్ పరిహారంతో పాటు ఇంటి స్థలం కూడా మంజూరైందని, మసీదు సమీపంలోనే స్థలం కేటాయించడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. తనకు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీకి అర్హత ఉన్నప్పటికీ, తనకు తెలియకుండానే డబ్ల్యూపీ నంబర్ 1174/2021లో తన పేరును చేర్చారని ముంతాజ్ అన్సారీ తెలిపారు. 2020 విజిలెన్స్ విచారణ సమయంలో అధికారులకు కొందరు వ్యక్తులు బలవంతంగా తన చేత గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త యాదాల శ్రీనివాస్‌పై తప్పుడు సమాచారం ఇచ్చిన విషయం తెలిసినప్పటికీ, అవేమీ మనసులో పెట్టుకోకుండా తనకు న్యాయం చేయడం కోసం శ్రీనివాస్ తన వద్ద ఉన్న ఆర్‌టీఐ సమాచారంతో తాను 2016 నుంచే అర్హుడినని నిరూపించినట్లు తెలిపారు. కావాలనే ఒక వ్యక్తి తనను ఉద్దేశపూర్వకంగా అనర్హుడిగా పేర్కొని ఎనిమిదేళ్లుగా ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ రాకుండా ఇబ్బంది పెట్టిన విషయాన్ని ఆధారాలతో చూపించారని చెప్పారు. ఆ ఆధారాలతో డబ్ల్యూపీ 1174/2021 కేసులో నుంచి తన పేరును ఉపసంహరింపజేసి, జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పెండింగ్‌లో ఉన్న తన ఆర్‌అండ్‌ఆర్ ఫైల్‌ను హైదరాబాద్‌లోని ఆర్‌అండ్‌ఆర్ కమిషనర్ కార్యాలయంలోని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లారని తెలిపారు. వారి అనుమతి కోసం వాస్తవ పరిస్థితులను ఆర్‌టీఐ ఆధారాలతో వివరంగా తెలియజేయడంలో యాదాల శ్రీనివాస్ చేసిన సహకారం మర్చిపోలేనిదని పేర్కొన్నారు. కుల, మత భేదాలు లేకుండా తనకు అండగా నిలిచిన శ్రీనివాస్‌కు ముంతాజ్ అన్సారీ కృతజ్ఞతలు తెలిపారు. అయితే దళిత వర్గానికి చెందిన ఆయన సహాయం తీసుకోవడంపై గ్రామంలో



కొందరి నుంచి వ్యతిరేకత ఎదురైందని, తనను మసీదు ఇమామ్‌గా తొలగించడంతో పాటు కుటుంబ పోషణ భారంపై కూడా ఒత్తిడి తెచ్చిన సందర్భాలు ఉన్నాయని పేర్కొన్నారు.

**2016లో 258 మందికి అర్హత.**

కొమ్మేపల్లి ఆర్‌అండ్‌ఆర్ వ్యవహారానికి సంబంధించిన వివరాల ప్రకారం.. 2016లో అప్పటి ఖమ్మం జిల్లా కలెక్టర్ 258 మందిని ఆర్‌అండ్‌ఆర్ పరిహారానికి అర్హులుగా గుర్తించి, సింగరేణి అధికారులకు నష్టపరిహారం చెల్లించాలని లేఖ రాశారని పేర్కొన్నారు. అదే సమయంలో జాయింట్ కలెక్టర్ బదిలీ అయిన వెంటనే జిల్లా స్థాయి అధికారుల ఆదేశాలు లేకుండానే సత్తుపల్లి మండల తహసీల్దార్ 258 మంది జాబితా నుంచి 29 మంది పేర్లను తొలగించి, 229 మంది మాత్రమే తుది జాబితాలో ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ తొలగింపు ప్రక్రియ గ్రామస్తులకు నోటీసులు ఇవ్వకుండా ఏ ప్రాతిపదికన జరిగిందని, తొలగించిన 29 మందిలో 12 మందిని మాత్రమే 2018లో అప్పటి జిల్లా కలెక్టర్ ఆర్‌అండ్‌ఆర్ కమిషనర్‌కు పరిహారం కోసం సిఫారసు చేశారని, మిగిలిన వారి విషయంలో ఎందుకు సిఫారసు చేయలేదనే ప్రశ్నలు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. దీని వెనుక దళారీగా వ్యవహరించే ప్రభుత్వ లెక్చరర్ హస్తం ఉందని ఆరోపణలు ఉన్నాయి. ఈ అంశంపై కొమ్మేపల్లికి చెందిన కొందరు విద్యార్థులు ఆర్‌అండ్‌ఆర్ కమిషనర్‌కు ఫిర్యాదు చేసి, మిగిలిన వారి అర్హతను కూడా పరిశీలించాలని కోరారని, దీంతో ఈ వ్యవహారంపై విచారణ ప్రక్రియ ప్రారంభమైనట్లు గ్రామస్తులు


"Attested"
SUPERINTENDENT
(Gazetted)
Collectorate Office, KHAMMAM

చెబుతున్నారు.

**2020లో జాతీయ కమిషన్ల దృష్టికి.**

కొమ్మేపల్లి ఆర్‌అండ్‌ఆర్ వ్యవహారాన్ని 2020లో జాతీయ ఎస్సీ, ఎస్టీ, బీసీ కమిషన్ల దృష్టికి తీసుకెళ్లగా, ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ అమలుపై చర్యలు తీసుకోవాలని జాతీయ ఎస్టీ కమిషన్ హైదరాబాద్‌లోని రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీకి సిఫారసు లేఖ పంపిందని పేర్కొన్నారు. ఇదే సమయంలో సెప్టెంబర్ నెలలో డబ్ల్యూపీ 1174/2021లో ఉన్న 12 మంది పిటిషనర్ల పేరుతో ఒక దళారీ ఫిర్యాదు చేశాడని, ఈ ఫిర్యాదుపై అనుమానంతో ఖమ్మం జిల్లా కలెక్టర్ అప్పటి కల్లూరు ఆర్‌డీఓను ఆదేశించారని తెలిపారు. అట్టి భౌతిక విచారణలో భూసేకరణ చట్టం-2013, సెక్షన్ 3 ప్రకారం నిర్దేశిత కటాఫ్ తేదీకి ముందు కనీసం మూడేళ్ల నివాసం ఉండాలనే నిబంధనతో పాటు సంబంధిత రెవెన్యూ రికార్డులను పరిశీలించారని పేర్కొన్నారు. విచారణ అనంతరం ఆ 12 మందికి అర్హత లేదని, వారు ఈ గ్రామస్తులు కాదని పేర్కొంటూ ఖమ్మం జిల్లా కలెక్టర్‌కు నివేదిక సమర్పించారని తెలిపారు. తన ఫిర్యాదుతో రద్దయిపోయిన వారికి ఈ విషయాలు చెప్పకుండా, గ్రామానికి చెందిన యాదాల శ్రీనివాస్ ...

# రూ.6,500కు బొజ్జ గణపయ్య లడ్డూ.

- 23 ఏళ్లుగా కొనసాగుతున్న కిష్టారం అంబేద్కర్‌నగర్ బీసీ కాలనీ వినాయకోత్సవాలు.
- వైభవంగా నిమజ్జన వేడుకలు.

**సత్తుపల్లి సెప్టెంబర్ 19 మీ వార్త టౌన్ రిపోర్టర్:** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని కిష్టారం అంబేద్కర్‌నగర్ బీసీ కాలనీలో గత 23 ఏళ్లుగా ప్రతిష్ఠిస్తున్న బొజ్జ గణపయ్యకు శనివారం ఘనంగా నిమజ్జన వేడుకలు నిర్వహించారు. ఐదు రోజులపాటు భక్తుల పూజలందుకున్న గణనాథుడి లడ్డూ ప్రసాదానికి వేలం పాట నిర్వహించగా మారోజు శ్రీను, కరుణ దంపతులు రూ.6,500కు లడ్డూను దక్కించుకున్నారు.

**లడ్డూ దక్కడం ఎంతో ఆనందంగా ఉంది.**

లడ్డూను వేలం పాటలో దక్కించుకున్న మారోజు శ్రీను, కరుణ దంపతులు మాట్లాడుతూ.. ఐదు రోజులపాటు మండపంలో భక్తుల పూజలు అందుకున్న బొజ్జ గణపయ్య లడ్డూను సొంతం చేసుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. గణనాథుడి ఆశీస్సులు తమ కుటుంబంపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ లడ్డూ ప్రసాదాన్ని భక్తిశ్రద్ధలతో స్వీకరించడం తమకు ప్రత్యేకమైన అనుభూతి అని పేర్కొన్నారు.

**అంగరంగ వైభవంగా ఊరేగింపు.**

లడ్డూ వేలం అనంతరం బొజ్జ గణపయ్య విగ్రహాన్ని కిష్టారం గ్రామ పురవీధుల్లో భక్తుల కోలాహలం మధ్య అంగరంగ వైభవంగా ఊరేగించారు. యువత, మహిళలు, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని భక్తిగీతాలు, నృత్యాలతో సందడి చేశారు. అనంతరం భక్తుల జయజయధ్వానాల మధ్య గణనాథుడికి నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు.

**కమిటీ సభ్యులు, పెద్దల హాజరు.**

ఈ కార్యక్రమంలో గణపతి వేడుకల నిర్వహణ కమిటీ సభ్యులు కిష్టపాటి కోటిరెడ్డి, కిష్టపాటి రాఘవరెడ్డి, ఉప్పతల సిద్దు, కిష్టపాటి శ్రీనివాసరెడ్డి, వీర నాగేంద్రరెడ్డి, ఈర్ల లోకేష్, ఉప్పతల గోపి, చింతపండు మనోజ్‌తో పాటు అంబేద్కర్‌నగర్ బీసీ కాలనీ పెద్దలు పాల్గొన్నారు.



# 176 వ శతాధిక కవి సమ్మేళనానికి సర్వం సిద్ధం

**భద్రాచలం సెప్టెంబర్ 19 మన మీ వార్త:** భద్రాచలం పట్టణంలోని పాల్ రాజ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఆదివారం జరగనున్న శ్రీ శ్రీ కళావేదిక జాతీయస్థాయి శతాధిక కవి సమ్మేళనానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు శ్రీ శ్రీ కళా వేదిక జాతీయ అధికార ప్రతినిధి వరలక్ష్మి సాయిరాం శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కవి సమ్మేళనంలో పాల్గొనేందుకు దేశవ్యాప్తంగా 200 మంది కవులు రానున్నారని తెలిపారు. 176వ శతాధిక కవి సమ్మేళనం కుజవచ్చే అతిథులకు, కవులకు ఆహ్వానం పలుకుతూ స్వాగత బ్యానర్లు ఏర్పాటు చేసినట్లు, కవి సమ్మేళనానికి వచ్చే అందరికీ అల్పాహారం, మధ్యాహ్నం భోజనం సౌకర్యం సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు కళావేదిక ప్రాంగణాన్ని అందంగా ముస్తాబు చేసినట్లు తెలిపారు. ఈ కవి సమ్మేళనంలో పాల్గొనే కవులను శాలువా,పూలదండలు తో ఘనంగా సత్కరించడంతోపాటు మెమొంటో ఇచ్చి అక్షర కిరీటి బిరుదు ప్రదానం చేయనున్నట్లు పేర్కొన్నారు.ఈ కవి సమ్మేళనంలో ముఖ్య అతిథులుగా భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు, రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష, ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ రాహుల్ ఐఏఎస్ లతోపాటు శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్, జాతీయ అధ్యక్షురాలు జి ఈశ్వరి భూషణం, ప్రణాళికాధికారి డాక్టర్ పార్థసారథి లతోపాటు భద్రాచలం పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. ఉదయం 8 గంటలకు కవి సమ్మేళనం ప్రారంభమవుతుందని ఆమె తెలిపారు. ప్రకటన విడుదల చేసిన వారిలో శ్రీశ్రీ కళావేదిక ప్రతినిధులు సురేష్ బాబు తోట మల్ల ఎర్రంశెట్టి పూర్ణిమ జి లక్ష్మణ్ కుమార్ ఎస్కె నజీర్ శ్రీశ్రీ కళా వేదిక జిల్లా కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.




# మెడిసిన్ సీటు సాధించిన రోకటి సుష్మకు ఆర్థిక సాయం.



- అభినందనలు తెలిపిన శెట్టి రంగారావు.

**ఖమ్మం సెప్టెంబర్ 19 మీ వార్త ప్రతినిధి:** జూలూరుపాడు మండలం పాపకొల్లు గ్రామానికి చెందిన రోకటి రమేష్ ప్రమీల చిన్న కూతురు రోకటి సుష్మ ఏం బి బి ఎస్ సీటు సాధించిన సందర్భంగా ఖమ్మం రాపర్తి క్యాంప్ ఆఫీస్లో ఘనంగా సన్మానించారు. అనంతరం అభినందనలు తెలుపుతూ ఆర్థిక సహకారం అందించారు. మున్నూరు కాపు పటేల్స్ రాష్ట్ర అధ్యక్షులు కొండా దేవయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ శెట్టి రంగారావు, ట్రస్టు బోర్డు చైర్మన్ కనకం జనార్దన్ రావు, కార్యదర్శి కనిశెట్టి నర్సయ్య, జిల్లా కోశాధికారి మదూరి పూర్ణ చందర్ రావు, సీనియర్ నాయకులు కాపు జేఏసీ చందు జనార్ధన్, డాక్టర్ గడల శ్రీనివాసరావు, తీగల విజయ్, రాపర్తి శరత్ కుమార్, డాక్టర్ జాబిశెట్టి గౌతమ్, ముత్యం ఉప్పలరావు, సముద్రాల శ్రీనివాసరావు, జిల్లా యూత్ అధ్యక్షులు తోట రమేష్, సూరపనేని బాబురావు, గంగిశెట్టి శ్రీనివాస్, సి హెచ్ విప్లవ కుమార్, పసుపులేటి నాగేశ్వరరావు, బైరిశెట్టి శ్రీనివాసరావు, తాళ్లూరి సోమయ్య, రామిశెట్టి సత్యనారాయణ, వెంపటి నాగేశ్వరరావు నాయుడు , రాపర్తి అరవింద్, రంగిశెట్టి వరుణ్, కాసం వినయ్, జి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న కాలంలో మంచిగా చదువుకుని మంచి డాక్టర్ గా రాణించాలని ఆకాంక్షించారు. కష్టపడి చదివించిన తల్లి తండ్రులనూ సన్మానించి అభినందనలు తెలిపారు.

# నారాయణ పాఠశాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన వినాయక చవితి వేడుకలు.

**ఖమ్మం సెప్టెంబర్ 19 మీ వార్త ప్రతినిధి:** ఖమ్మం నారాయణ పాఠశాల ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి నారాయణ విద్యా సంస్థల జనరల్ మేనేజర్ గోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శ్రీ మహా గణపతిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు భారతీయ సంస్కృతి సంప్రదాయాలను కూడా అలవర్చుకోవాలని సూచించారు. వినాయకుడు జ్ఞానానికి,విజయానికి ప్రతీక అని, విద్యార్థులు క్రమశిక్షణతో ముందుకు సాగి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏ.జీ.ఎం.యస్ రాంకీ, ఆర్.ఐ క్రాంతి కుమార్ పాఠశాల ప్రిన్సిపల్ జి.నవీన్ కుమార్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు. గణపతి మండపాన్ని ప్రత్యేకంగా అలంకరించి భక్తిమయ వాతావరణంలో పూజలు నిర్వహించారు. చివరిగా అందరూ గణపతి బప్పా మోరియా నినాదాలతో స్వామివారి ఆశీస్సులు పొందారు. విద్యార్థుల విద్యాభివృద్ధి,సంస్థ ప్రగతి మరియు సమాజ శ్రేయస్సు కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.



## కలెక్టరేట్ లో సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు.

- జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్.

**ఖమ్మం సెప్టెంబర్ 19 మీ వార్త ప్రతినిధి:** ఈ నెల 21న సోమవారం ఖమ్మం కలెక్టరేట్ లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమాన్ని అనివార్య పరిపాలనా కారణాల రీత్యా రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల, డివిజన్ల స్థాయిలో నిర్వహించబడే ప్రజావాణి కార్యక్రమం యధావిధిగా సోమవారం మధ్యాహ్నం 1.00 గంట వరకు నిర్వహించబడుతుందని కలెక్టర్ అన్నారు. ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## చిన్న ముసిలేరులో ఘనంగా అభయాంజనేయ భజన బృందం భజన కార్యక్రమం.

**చర్ల సెప్టెంబర్ 19 మీ వార్త ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం చిన్న ముసిలేరు గ్రామంలో కొలువై ఉన్న శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి సన్నిధిలో ఈ నెల 17న గురువారం నాడు అభయాంజనేయ భజన బృందం--ఆలుబాక ఆధ్వర్యంతో భక్తిశ్రద్ధలతో భజన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ కమిటీ వారి ఏర్పాటు చేయడమైనది ఈ సందర్భంగా భజన బృందం సభ్యులు భక్తి గీతాలు, కీర్తనలు ఆలపిస్తూ స్వామివారిని సేవించారు. కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భజనలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో మార్మోగింది. భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం భక్తుల సహకారంతో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన భజన బృందం సభ్యులకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. "భక్తి, భజనలతో గ్రామంలో ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందించాలి" అని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెద్దలు పిల్లలు భక్తులు పాల్గొన్నారు.



## గర్భిణులు, బాలింతలకు ఆరోగ్యంపై అవగాహన.

**చర్ల సెప్టెంబర్ 19 మీ వార్త ప్రతినిధి:** కేశవపురం గ్రామపంచాయతీ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం గర్భిణులు, బాలింతలకు ఆరోగ్యం, పౌష్టికాహారం, పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా గర్భిణులు, బాలింతలకు తీసుకోవాల్సిన పౌష్టికాహారం, ఆరోగ్య పరిరక్షణ, పరిశుభ్రత తదితర అంశాలపై అవగాహన కల్పించారు. గర్భిణులు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని, వైద్యులు సూచించిన మందులు, ఐరన్, కాల్షియం మాత్రలను సక్రమంగా వినియోగించాలని సిబ్బంది సూచించారు. అదేవిధంగా బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం అందించడం ద్వారా ఆరోగ్యంగా ఎదిగేలా చూడాలని తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ కే. శౌర్య, అంగన్‌వాడీ టీచర్లు పీ. రాధిక, పీ. వెంకటలక్ష్మి, కే. సుజాత, కే. శివలక్ష్మి, పీ. అనసూయ, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.



## తిప్పాపురంలో వైద్య శిబిరం.

**చర్ల సెప్టెంబర్ 19 ఈ వార్త ప్రతినిధి:** తిప్పాపురం గ్రామంలో వైద్యాధికారి డాక్టర్ సందీప్ ఆదేశాల మేరకు శనివారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి గ్రామస్థులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.
ఈ సందర్భంగా 30 సంవత్సరాలు పైబడిన వారికి రక్తపోటు, మధుమేహ పరీక్షలు నిర్వహించారు. దగ్గు, జలుబు వంటి సాధారణ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి అవసరమైన మందులు అందజేశారు. జ్వరం ఉన్న వారికి వేగవంతమైన రక్త పరీక్షలు నిర్వహించి, రక్త నమూనాలు సేకరించి చికిత్స అందించారు. గ్రామంలో ముగ్గురికి జ్వరం ఉన్నట్లు గుర్తించారు. ప్రజలు కాచి చల్లార్చిన నీటిని తాగాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని వైద్య సిబ్బంది సూచించారు. మొత్తం 68 మందికి వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో బహుళ ఆరోగ్య కార్యకర్త దీప్తిమౌనిక, ఆరోగ్య సహాయకుడు పి. సుబ్బారావు, ఏఎన్ఎం శ్రీలక్ష్మి, గ్రామ సర్పంచ్ నూపా సునీతతో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.



## మొద్దులగూడెంలో, పోషణ మాసం కార్యక్రమం.

**సత్తుపల్లి సెప్టెంబర్ 19 నీ వార్త ఆర్.సి:** వేంసూర్ మండలం మొద్దులగూడెం గూడెం గ్రామం పోషణ మాసంలో భాగంగా అంగన్వాడి సెంటర్లో సర్పంచ్ దొడ్డ శోభనా చలం ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమం నిర్వహించనైనది ఈ కార్యక్రమంలో భాగంగా తల్లుల సమావేశం ఏర్పాటు చేసి పోషక విలువలు కలిగినటువంటి ఆహారం గురించి వివరించి చేయడమైనది మరియు మెనూ చార్ట్ గురించి వివరించనైనది ఇద్దరు పిల్లలకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించనైనది ఈ కార్యక్రమమునకు సెక్టార్ సూపర్వైజర్ గంగాజలం హెచ్ వి ఫాతిమా ఏఎన్ఎం అరుణ కుమారి అంగన్వాడీ టీచర్లు శ్రీలక్ష్మి జయమ్మ ఆశ లక్ష్మీకాంత తల్లిదండ్రులు హాజరైనారు.



# విశ్వశాంతిలో ఘనంగా ఏక్ పేడ్ మా,కే నామ్

- అమ్మ పేరుతో మొక్కను నాటుదాం.
- భవిష్యత్తుకు బహుమతిగా అందిద్దాం.

**సత్తుపల్లి సెప్టెంబర్ 19మీ వార్త టౌన్ రిపోర్టర్:** అమ్మ పేరుతో ఒక మొక్కను నాటి, దానిని సంరక్షిద్దాం.. భవిష్యత్ తరాలకు పచ్చని ప్రపంచాన్ని అందిద్దాంఅని సత్తుపల్లి మున్సిపల్ కమిషనర్ నర్సింహ, సత్తుపల్లి మండల విద్యాశాఖ అధికారి రాజేశ్వరరావు అన్నారు. ప్రభుత్వం పిలుపునిచ్చిన ఏక్ పేడ్ మా కే నామ్ --(అమ్మ పేరుతో మొక్కను నాటుదాం" )కార్యక్రమంలో భాగంగా శనివారం విశ్వశాంతి విద్యాలయంలో వారు విద్యార్థులతో కలసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మొక్కలను అందజేసి, వాటిని తల్లి పేరుతో నాటి సంరక్షించాలని సూచించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి తన తల్లి పేరుతో ఒక మొక్కను నాటడమే కాకుండా, దానిని క్రమం తప్పకుండా సంరక్షించే బాధ్యతను కూడా స్వీకరించాలని సూచించారు. అమ్మ పేరుతో నాటిన మొక్క భవిష్యత్తుకు ఒక విలువైన బహుమతిగా నిలవాలని ఆకాంక్షించారు. అనంతరం విశ్వశాంతి విద్యాలయం ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు విద్యార్థులతో పర్యావరణ ప్రతిజ్ఞ చేయించారు. నా అమ్మను ఎంతగా ప్రేమిస్తానో, ప్రకృతిని కూడా అంతే ప్రేమిస్తాను. నా అమ్మ పేరుతో నాటిన ఈ మొక్కను జాగ్రత్తగా పెంచుతాను. నీటిని వృథా చేయను. చెట్లను కాపాడుతాను. పచ్చదనాన్ని పెంచుతాను. ఆరోగ్యకరమైన పచ్చని భవిష్యత్తు కోసం నా వంతు బాధ్యతను నిర్వర్తిస్తాను. ప్రతి విద్యార్థి తన తల్లి పేరుతో ఒక మొక్కను నాటడం ద్వారా అమ్మకు గౌరవం ఇవ్వడంతో పాటు పర్యావరణ పరిరక్షణ బాధ్యతను కూడా నేర్చుకుంటారని ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు అన్నారు. "అమ్మ పేరుతో ఒక మొక్క. భవిష్యత్తుకు ఒక బహుమతి" అనే సందేశంతో ప్రతి విద్యార్థి మొక్కలను నాటి, వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో విశ్వశాంతి విద్యాలయ విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్యశీ సత్యనారాయణ పాల్గొన్నారు.



# ఖమ్మంలో రూ కోట్లు విలువ భూ కబ్జా అక్రమాల ఎంబీతో సహా పలువురి నిర్మాణాలు..

**ఖమ్మం సెప్టెంబర్ 19 మన మీ వార్త:** ఖమ్మం నగరం నడిబొడ్డున కోట్ల విలువైన ప్రభుత్వ భూముల ఆక్రమణల వ్యవహారం వెలుగులోకి వచ్చింది. స్థానిక ఎఫ్‌సీఐ బైపాస్ రోడ్డులో ఉన్న ఎంబీ ఫంక్షన్ హాల్ యాజమాన్యంతో పాటు మరికొందరు ఆర్అండ్‌బీ, ఇరిగేషన్ శాఖలకు చెందిన భూములను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఎలాంటి ఇంటి నంబర్లు లేని నిర్మాణాలకు విద్యుత్ కనెక్షన్లు కూడా ఇచ్చినట్లు సమాచారం. ఎంబీ ఫంక్షన్ హాల్ యజమాని గత ప్రభుత్వ హయాంలో బురాన్‌పురంలో ఆర్టీసీ డిపో పక్కన ఉన్న తన షాపింగ్ స్థలాన్ని సాగుభూమిగా చూపించి రైతుబంధు పొందినట్లు ఆరోపణలు ఉన్నాయి. అదే వ్యక్తి ఫంక్షన్ హాల్ చుట్టుపక్కల ఉన్న ప్రభుత్వ భూములను కూడా ఆక్రమించినట్లు స్థానికంగా ఆరోపణలు వినిపిస్తున్నాయి.
వివరాలను పరిశీలిస్తే నగరంలో ప్రస్తుతం అత్యంత ప్రాధాన్యత కలిగిన ప్రాంతంగా ఉన్న ఎఫ్‌సీఐ గోడౌన్ బైపాస్ గుండా సుమారు 100 అడుగుల వెడల్పుతో గొల్లపాడు చానల్ ఉంది. సారధినగర్ వైపు రైల్వే లైన్ కోసం, అలాగే రైల్వే ఓవర్ బ్రిడ్జి, ఎఫ్‌సీఐ అవసరాల కోసం దశలవారీగా భూసేకరణ జరిగినట్లు తెలుస్తోంది. సేకరించిన భూమిలో నిర్మాణాలు, ఇతర అవసరాలకు వినియోగించిన తర్వాత మిగిలిన స్థలంలో ఆర్అండ్‌బీ నిబంధనల ప్రకారం అప్రోచ్ రోడ్డు, సబ్‌వే తదితర అవసరాలకు కొంత భూమిని వదిలినట్లు సమాచారం. ఈ ఖాళీ స్థలంతో పాటు అక్కడి నుంచి వెళ్లే ఇరిగేషన్ కాలువ పై ఎంబీ ఫంక్షన్ హాల్ నిర్వహకుడు, మరికొందరు కలిసి కన్నేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఫంక్షన్ హాల్ నిర్మాణ అనుమతులపైనే వివాదాలు ఉన్నట్లు తెలుస్తోంది.
ఎలాంటి అధికారిక అనుమతులు లేకుండానే మున్సిపల్ నిర్వహణలో ఉన్న ఇరిగేషన్‌కు చెందిన గొల్లపాడు చానల్‌పై వంతెన నిర్మించినట్లు ఆరోపణలు ఉన్నాయి. పక్కనే ఉన్న స్థలాన్ని పార్కింగ్ కోసం వినియోగిస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. అధికారులు చర్యలు తీసుకోకుండా ఉండేందుకు అధికారంలో ఉన్న వారి అండదండలు ఉన్నాయనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. దీని పై సంబంధిత అధికారులు పూర్తి స్థాయిలో విచారణ జరపాల్సిన అవసరం ఉంది. ఇదే క్రమంలో చుట్టుపక్కల ఉన్న ఆర్అండ్‌బీ స్థలంతో పాటు ఎఫ్‌సీఐ రక్షణ గోడ బయట వైపు ఉన్న స్థలాన్ని కూడా





ఆక్రమించి నిర్మాణాలు చేపట్టినట్లు ఆరోపణలు ఉన్నాయి. అంతటితో ఆగకుండా సబ్‌వే అవతలి వైపు ఉన్న ఆర్అండ్‌బీ స్థలంలోనూ ఫంక్షన్ హాల్ బోర్డు ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది.
దేవాలయం, గోశాల పేరుతో ఓ ప్రభుత్వ ఉద్యోగి సుమారు 400 గజాల స్థలంలో చుట్టూ గోడ నిర్మించినట్లు సమాచారం. ఆ నిర్మాణానికి విద్యుత్ కనెక్షన్ కూడా ఇచ్చినట్లు తెలుస్తోంది. అయితే అక్కడ ఆధ్యాత్మిక కార్యక్రమాలు మినహా గోవులు కనిపించడం లేదని స్థానికులు చెబుతున్నారు. అదే స్థలం వెనుక మరో వ్యక్తి కూడా దేవాలయం పేరుతో కొంత స్థలంలో నిర్మాణం చేపట్టినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ నిర్మాణాలు ఎంబీ గార్డెన్ అక్రమ వంతెనకు సమీపంలోనే ఉన్నట్లు తెలుస్తోంది. కార్ వరల్డ్, మెకానిక్ గ్యారేజీలు మున్సిపల్ నిబంధనలు, తెలంగాణ సీడీఎంఏ నిబంధనల ప్రకారం భారీ మెకానిక్ షెడ్లు, బస్సులు, లారీలు తదితర వాహనాల మరమ్మతుల కోసం ఏర్పాటు చేసే గ్యారేజీలు నిర్దేశిత ప్రాంతాల్లోనే ఉండాల్సి ఉంటుంది. అందుకు విరుద్ధంగా ఎంబీ గార్డెన్‌కు ఆనుకుని ఉన్న ప్రభుత్వ భూమిలో, ఎదురుగా ఉన్న ఆర్అండ్‌బీ అప్రోచ్ రోడ్డుకు సమీపంలో, ఇరిగేషన్ కాలువను ఆనుకుని కాంపౌండ్లు, భారీ గ్యారేజీలు వెలిసినట్లు తెలుస్తోంది.
ఈ గ్యారేజీల నిర్వాహకులే ప్రభుత్వ భూమిని ఆక్రమించారా? లేక ఎవరైనా ఆక్రమించి వారికి లీజుకు ఇచ్చారా? అనే అంశం పై అధికారులు విచారణ జరపాల్సి ఉంది. బైపాస్ బ్రిడ్జికి చెందిన సబ్‌వేను ఆనుకుని ఉన్న ఆర్అండ్‌బీ స్థలంలో 'విజయ దుర్గ కార్ వరల్డ్' పేరుతో అనుమతులు ఉన్నాయా? అనే ప్రశ్నలు కూడా తలెత్తుతున్నాయి. అక్కడ స్థలం చుట్టూ రక్షణ గోడ నిర్మించి భారీ స్థాయిలో వ్యాపారం నిర్వహిస్తున్నట్లు కనిపిస్తోంది.
సబ్‌వే ప్రాంతంలో ఉన్న విజయ దుర్గ కార్ వరల్డ్ బోర్డు పై రిజిస్ట్రేషన్ నంబర్ 261/2019 ఉన్నట్లు కనిపిస్తోంది. కార్ వరల్డ్ పేరుతో గతంలో ఖమ్మం రాపర్తి నగర్‌లో ఉన్న షాప్ మూతపడినట్లు పరిశీలనలో వెల్లడైంది. అయితే ఆ సంస్థకు సంబంధించిన ఇతర రిజిస్ట్రేషన్ల పై స్పష్టత అవసరం ఉంది. ఎంబీ గార్డెన్ వద్ద ఉన్న విజయ దుర్గ కార్ వరల్డ్ బోర్డు పై ఉన్న రిజిస్ట్రేషన్ నంబర్ ఆధారంగా అధికారిక రికార్డులను పరిశీలించినప్పుడు, ఖమ్మం రిజిస్ట్రేషన్ కార్యాలయ పరిధిలో డాక్యుమెంట్ నంబర్ 261/2019 వెలుగుమట్లలోని ఒక ఇంటి స్థలానికి సంబంధించిన డాక్యుమెంట్‌గా ఉన్నట్లు సమాచారం. దీంతో కార్ వరల్డ్ బోర్డు పై ఉన్న రిజిస్ట్రేషన్ నంబర్‌కు, ఆ సంస్థకు నిజంగా సంబంధం ఉందా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రిజిస్ట్రేషన్ నంబర్‌ను తప్పుగా ఉపయోగించి వినియోగదారులను తప్పుదోవ పట్టిస్తున్నారా? అనే అంశం పై సంబంధిత అధికారులు స్పష్టత ఇవ్వాల్సి ఉంది.
ఎంబీ గార్డెన్ చుట్టుపక్కల ఉన్న నిర్మాణాలు కొంతమంది అక్రమ కార్యకలాపాలకు అడ్డాగా మారుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గత ప్రభుత్వ హయాంలో జరిగినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఈ వ్యవహారాలు నేటికీ కొనసాగుతున్నాయా? నగరం నడిబొడ్డున కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూముల ఆక్రమణలు ఎలా కొనసాగుతున్నాయి? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ మొత్తం వ్యవహారం పై ఆర్అండ్‌బీ, ఇరిగేషన్, మున్సిపల్, రెవెన్యూ, విద్యుత్ శాఖల అధికారులు సమగ్రంగా విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాల్సిన అవసరం ఉంది.

# మొక్కలు నాటి వాటిని సంరక్షిద్దాం.

- అమ్మ పేరుతో మొక్కను నాటుదాం.
- భావితరాలకు పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

ఎంపీడీవో ఎంఈఓ.

**కారేపల్లి సెప్టెంబర్ 19 మీ వార్త ప్రతినిధి:** ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటి వాటిని పరిరక్షించడంతోపాటు భావితరాలకు సంపూర్ణ ఆరోగ్యాన్ని ఇచ్చే పర్యావరణాన్ని పరిరక్షిద్దామని సింగరేణి ఎంపీడీవో పద్మ మండల విద్యాశాఖ అధికారి జయరాజ్ కళాశాల ప్రిన్సిపాల్ విజయ్ కుమారి ప్రధానోపాధ్యాయులు అన్నారుప్రభుత్వం ఆదేశాల మేరకు ఏక్ పేడ్ మా కే నామ్ అమ్మ పేరుతో మొక్కను నాటుదాం" ఎంపీడీవో ఆధ్వర్యంలో శనివారం కారేపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ నందు విద్యార్థులతో కలసి అధికారులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మొక్కలను అందజేసి, వాటిని తల్లి పేరుతో నాటి సంరక్షించాలని సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి తన తల్లి పేరుతో ఒక మొక్కను నాటడమే కాకుండా, దానిని క్రమం తప్పకుండా సంరక్షించే బాధ్యతను కూడా స్వీకరించాలని సూచించారు. అమ్మ పేరుతో నాటిన మొక్క భవిష్యత్తుకు ఒక విలువైన బహుమతిగా నిలవాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులతో పర్యావరణ ప్రతిజ్ఞ చేయించారు. నా అమ్మను ఎంతగా ప్రేమిస్తానో, ప్రకృతిని కూడా అంతే ప్రేమిస్తాను. నా అమ్మ పేరుతో నాటిన ఈ మొక్కను జాగ్రత్తగా పెంచుతాను. నీటిని వృథా చేయను. చెట్లను కాపాడుతాను. పచ్చదనాన్ని పెంచుతాను. ఆరోగ్యకరమైన పచ్చని భవిష్యత్తు కోసం నా వంతు బాధ్యతను నిర్వర్తిస్తాను. ప్రతి విద్యార్థి తన తల్లి పేరుతో ఒక మొక్కను నాటడం ద్వారా అమ్మకు గౌరవం ఇవ్వడంతో పాటు పర్యావరణ పరిరక్షణ బాధ్యతను కూడా నేర్చుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలోఈ కార్యక్రమంలో కారేపల్లి సర్పంచ్, వీర ప్రతాప్ టోనీ , కారేపల్లి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్, జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఏపీవో, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు, పంచాయతీ కార్యదర్శి గుగులోతు నెహ్రూ ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఏ ఆర్ ఆర్ ఐ సతీష్ కు అధికార లాంఛనాలతో అంత్యక్రియలు.

**కారేపల్లి సెప్టెంబర్ 19 మీ వార్త ప్రతినిధి:** సింగరేణి మండలం సీతారాంపురం గ్రామపంచాయతీ శాంతినగర్ గ్రామానికి చెందిన ఏ ఆర్ ఆర్ ఆర్ ఐ సతీష్ నిజామాబాదులో విధులు నిర్వహిస్తున్న క్రమంలో తన రైఫిల్ను శుభ్రపరుస్తున్న క్రమంలో మిస్ఫైరై మృతి చెందగా శనివారం శాంతి నగరం గ్రామంలో అధికారుల అంచనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. సింగరేణి మండల పరిధిలోని శాంతి నగరం గ్రామానికి చెందిన హనుమకొండ సతీష్ (40) ఏఆర్ ఆర్ ఐ గా నిజాంబాద్ లో విధులు నిర్వహిస్తున్నాడు. శుక్రవారం విధి నిర్వహణలో భాగంగా తన రైఫిల్ను శుభ్రపరిచే క్రమంలో మిస్ ఫైర్ అయి సతీష్ కి తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. శనివారం తన స్వగ్రామమైన సీతారాంపురం గ్రామపంచాయతీ పరిధిలోని శాంతి నగరం గ్రామంలో దహన సంస్కారాలు అధికార లాంచనాలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ ఏ ఆర్ ఏ సి పి బి. కృష్ణ, ఏ ఆర్ ఆర్ ఐ అడ్మిన్ డి. హరికుమార్ ఆర్ఐలు ఆర్ఎస్ఐలు తదితరులు దహన సంస్కారం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏసీపి,ఆర్ ఐ ల చేతు మీదుగా మృతుని



కుటుంబ సభ్యులకు 30 వేల రూపాయల చెక్కును ఖర్చుల నిమిత్తం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజేష్ విధి నిర్వహణలో నియమ నిబంధనలకు కట్టుబడి పని చేస్తాడు, అతని సేవలను మా డిపార్ట్మెంట్ ఎప్పటికీ మర్చిపోదు. ప్రభుత్వం తరపున



రావాల్సిన లావాదేవిలను త్వరగా పూర్తి చేసి ఆయన కుటుంబ సభ్యులకు అందిస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐలు హనుమకొండ వెంకటేశ్వర్లు, తాటిపాముల సురేష్, ఇతర పోలీస్ సిబ్బంది, గుడిపూడి తిరుమలరావు పెద్ద బోయిన ఉమాశంకర్,అడపా పుల్లారావు, హనుమకొండ రమేష్, తదితరులు పాల్గొన్నారు. మృతునికి భార్య కళ్యాణి, కూతురు చర్విక (14), కుమారుడు ప్రహన్ చౌర్య (11) కలరు.

# యాజమాన్యం అధికారికకార్యక్రమాల్లో అన్ని కార్మిక సంఘాలను ఆహ్వానించాలి.

**– గుర్తింపు కార్మిక సంఘం చందా రికవరీలు నిలుదల చేయాలి. సిఐటియు డిమాండ్.**

**కొత్తగూడెం సెప్టెంబర్ 18 మీ వార్త ఆర్ సి:** సింగరేణిలో గెలిచిన కార్మిక సంఘం ఎఐటియుసి గుర్తింపు రెండు సంవత్సరాల కాల పరిమితి అయిపోయినందున సింగరేణిలోని రిజిస్టర్ కార్మిక సంఘాలన్నిటిని కార్మికుల సమస్యలపై మాట్లాడేందుకు అవకాశం కల్పించాలని పివికే గని మేనేజర్ రవికిరణ్ మరియు వెల్ఫేర్ ఆఫీసర్ షకీల్ కి సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ కొత్తగూడెం బ్రాంచి కార్యదర్శి విజయగిరి శ్రీనివాస్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ సేఫ్టీ కమిటీ మైన్స్ కమిటీ తదితర వాటిలో అని సంఘాల వారిని



ఆహ్వానించాలని పేర్కొన్నారు. సింగరేణిలో 2023 డిసెంబర్ 27న రెండు సంవత్సరాల కాల పరిమితితో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు జరిగాయని, గెలిచిన గుర్తింపు , ప్రాతినిధ్య సంఘాలు 9 నెలల ఆలస్యంగా అధికారిక ఆదేశాలు జారీ కావడం తో ఇప్పటి వరకు గుర్తింపు ప్రాతినిధ్య కలిగిన ఏఐటియుసి మరియు ఐఎన్టియుసి సంఘాలు యాజమాన్యం నిర్వహించే కార్యక్రమాల్లో ముందు పీఠాన ఉంచారని కాలపరిమితి ముగిసినందున మరల గుర్తింపు ఎన్నికలు జరిగే వరకు అన్ని కార్మిక సంఘాలతో కార్మిక సమస్యలు చర్చించాలని కోరారు. గుర్తింపు సంఘాలకు యాజమాన్యం రికవరీ చేసి ఇస్తున్న చందా,సభ్యత్వం రూపాయలు నిలుపుదల చేయాలని అన్నారు.

# గిరిజన విద్యా, ఉద్యోగ అవకాశాలు, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి.

**– మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కి ఎమ్మెల్యే జారే ఆదినారాయణ వినతి.**

**అశ్వారావుపేట సెప్టెంబర్ 19 మీ వార్త ఆర్ సి వనమాల శ్రీనివాసరావు:** హైదరాబాద్లో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, వికలాంగులు మరియు సీనియర్ సిటిజన్ల సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని వారి చాంబర్లో అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ ఏజెన్సీ విద్యార్థి సంఘాల ప్రతినిధులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ తమ నియోజకవర్గానికి



సంబంధించిన పలు గిరిజన విద్యా, ఉద్యోగ మరియు సంక్షేమ సమస్యలను వినతిపత్రం రూపంలో సమర్పించి వాటిని త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. ముఖ్యంగా ములకలపల్లి మండలంలోని గిరిజన బాలికల ఉన్నత విద్య కొరకు నూతనంగా ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఏజెన్సీ ప్రాంతాలలో గిరిజన యువతకు దక్కాల్సిన 75% శాతం జీవోను పునరుద్ధరించి/సమర్థవంతంగా అమలు చేయాలని మరియు రాబోయే నూతన పోలీస్ కానిస్టేబుల్ నియామకాల్లో ఏజెన్సీ ప్రాంత విద్యార్థులకు, నిరుద్యోగ యువతకు ప్రాధాన్యత కల్పించి న్యాయం చేయాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం.. అభివృద్ధే లక్ష్యం

**– చర్ల పంచాయతీలో పనులపై ప్రత్యేక దృష్టి సారించిన సర్పంచ్ సామ్రాజ్యం.**

**చర్ల సెప్టెంబర్ 19 మీ వార్తా ప్రతినిధి:** చర్ల గ్రామ అభివృద్ధికి ఎన్ని ఆటంకాలు ఎదురైనా వెనుకడుగు వేయకుండా సర్పంచ్ పూజారి సామ్రాజ్యం ముందుకు సాగుతున్నారు. గ్రామ ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనతో పాటు పారిశుద్ధ్యం, ప్రజా సౌకర్యాల మెరుగుదలకు ప్రాధాన్యం ఇస్తూ అభివృద్ధి పనులను కొనసాగిస్తున్నారు. గ్రామంలో పారిశుద్ధ్య సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే లక్ష్యంతో డంపింగ్ యార్డ్ పనులను చేపట్టారు. అదేవిధంగా ప్రజలకు అవసరమైన స్మశాన వాటిక అభివృద్ధి పనులను కూడా ముందుకు తీసుకెళ్తున్నారు. చేపట్టిన పనుల నాణ్యత, పురోగతిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ సిబ్బందికి తగిన సూచనలు చేస్తున్నారు. పనులు త్వరితగతిన పూర్తయ్యేలా దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. గ్రామంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారిశుద్ధ్య నిర్వహణ, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు. పంచాయతీ పరిధిలోని సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. చర్ల గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని సర్పంచ్ పూజారి సామ్రాజ్యం తెలిపారు. పదవిని ప్రజలకు సేవ చేసే అవకాశంగా



భావిస్తున్నానని, గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు. ఎన్ని ఇబ్బందులు, ఆటంకాలు ఎదురైనా ప్రజల సహకారంతో అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్తానని తెలియజేశారు.

# గణనాథుడి ఆశీస్సులతో సత్తుపల్లి ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి.



**– మాజీ మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్.**

**సత్తుపల్లి సెప్టెంబర్ 19 మీ వార్త ఆర్ సి:** సత్తుపల్లి పట్టణంలోని 3వ వార్డు,14వ వార్డు గాంధీనగర్లో గణేశ్ నిమజ్జన వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో మాజీ మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ పాల్గొని గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కూసంపూడి మహేష్ మాట్లాడుతూ గణనాథుడి ఆశీస్సులతో సత్తుపల్లి ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. గణేశ్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఉత్సవ కమిటీ సభ్యులను, భక్తులను అభినందించారు. ప్రజల మధ్య ఐక్యత, సోదరభావం మరింత బలపడాలని గణనాథుడిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేకల నరసింహారావు, క్లబ్బు వెంకన్న, షేక్ బాబు, మేడే శీను, దావూద్ షేక్, చాంద్ పాషా, అద్దంకి అనిల్, గంద్ర రఘు, జొన్నలగడ్డ కృష్ణ, తడికమళ్ల సాల్మన్తో పాటు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.



## గంగారంలో పోషణ మాసం కార్యక్రమం.

**సత్తుపల్లి సెప్టెంబర్ 19 మీ వార్త అర్ సి:** గంగారం సెక్టార్ పరిధిలో కల సత్యనారాయణపురం అంగన్వాడీ కేంద్రంలో గ్రామ సర్పంచ్ దారావత్ సునీత ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఇందులో భాగంగా పిల్లలకు అక్షరాబ్యాసాలు





మరియు పోషకహర ప్రదర్శన నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో సూపర్వైజర్ పద్మావతి గ్రామ పెద్దలు కృష్ణకుమార్ అంగన్వాడీ టీచర్స్ త్రివేణి, యశోద, కుమారి తల్లులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సత్తుపల్లి లో పోషణ మాసం కార్యక్రమం.

**సత్తుపల్లి సెప్టెంబర్ 19 మీ వార్త టౌన్ రిపోర్టర్:** సత్తుపల్లి ప్రాజెక్ట్ సత్తుపల్లి సెక్టార్ లో ఎన్టీఆర్ కాలనీ మరియు జలగంనగర్ అంగన్వాడీ కేద్రాలలో పోషణ మాసం



కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీడీపీఓ సత్యవతి మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు కలిగిన ఆహారం తీసుకోవాలని, ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు తీసుకోవాలని,జంక్ ఫుడ్స్ తీసుకోరాదని తెలియజేసినారు. గర్భిణీలు క్రమం తప్పకుండ ఆరోగ్య పరీక్షలు చేయించాలని తెలియజేసారు. గర్భిణీలకు శ్రీమంతలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్ వైజర్,వి సుజాత అంగన్వాడీ టీచర్స్ నాగలక్ష్మి, రామేశ్వరి, లక్ష్మి, రాజ్యలక్ష్మి, హెచ్. వి విజయలక్ష్మి, ఆశలు పాల్గొన్నారు.

## గణేష్ మండపంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు.

**కారేపల్లి సెప్టెంబర్ 19 మీ వార్త ప్రతినిధి:** గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా



గంగారం తండా గ్రామంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం భక్తులతో సందడిగా మారింది. వినాయక నవరాత్రి ఉత్సవాలను గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు గుడిపూడి తిరుమల రావు వినాయక మండపాన్ని సందర్శించి, విఘ్నేశ్వరుడిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. వినాయకుడి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, శాంతి సమృద్ధితో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నూకల మోహన్ రావు, భూక్య నాగేశ్వరరావు, నందులాల్, అజ్మీరా చిట్టిబాబు, వస్తాం, శ్రీకాంత్, వంశీ కుమార్, అజయ్, సాయి కిరణ్, మంగీలాల్, భావసింగ్, సందీప్, ప్రవీణ్, శ్రీధర్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## ఓ మనిషి ఒంటరిగా వస్తావు ఒంటరిగానే వెళతావు.

**కొత్తగూడెం సేప్టేంబర్ 18 మీవార్త ఆర్ సి:**



ఓ మనిషి ! ఒంటరిగా వస్తావు.
బంధాల, అనుబంధాల సంబంధాలతో,
జీవన పయనం సాగిస్తావు.
కాలం మారింది. విజ్ఞానం పెరిగింది
బంధుత్వ సంబంధాల బంధాలు
క్షణభంగుర ప్రాపంచిక మాయ లో
మాయమైపోయాయి
అమ్మ ప్రేమలో ఆప్యాయత ఉంది,
నాన్న మాటలో ధైర్యం ఉంది,
అన్నదమ్ముల బంధంలో అనురాగం
ఉంది,
అక్కచెల్లెళ్ల ప్రేమలో ఆత్మీయత ఉంది!
అన్నది ఒక కలగా మిగిలిపోయింది.
నేడు అందరి చేతుల్లో సెల్ఫోన్ ఉంది...
కానీ చేతులు కలపడానికి సమయం లేదు!
వందల వేల మంది ఆన్ లైన్ ఫ్రెండ్స్ ఉన్నారు...
కానీ నిజమైన స్నేహితుడు ఒక్కడు కనిపించడం లేదు!
ఇంట్లో మనుషులు ఉన్నారు...
పలుకరింపులు మాయమయ్యాయి
ప్రతివారూ మౌనవ్రతం పాటిస్తున్నారు.
అరచేతిలో సెల్ ఫోన్
ఏదో పోగొట్టుకున్నట్లు నిరంతర శోధన.
విజ్ఞానంతో పాటు నాగరికత పెరిగింది.
పూరి గుడిసె స్థానం లో ఆకాశాన్ని తాకినా భవనాలు
అంతకన్నా అందనంత ఎత్తులో
ఆప్యాయత, అనురాగాల ప్రేమానుబంధాలు.
ఎవరికి అందనంత ఎత్తుకు ఎదిగి పోతున్నాయి
మమతానురాగాలు మచ్చుకైనా కానరావడం లేదు.
ధనం నట్టింట్లో నాట్యం చేస్తుంది.
వినోదాలు పంచే మర బొమ్మలకు కోదవేలేదు
మనసుల మధ్య దూరాలు పెరుగుతున్నాయి.
మంచి ,మానవత్వం మంటకలసి పోతున్నాయి.
అంతా కృత్రిమమే చివరికి అమ్మతనం,
ఆలి లాలింపు అంతా కృత్రిమం.
అంతా మాయ, అంతా మాయే....

షేఖ్ అబ్దుల్ బాసిత్, మోడ్రన్ ఇఖ్రా స్కూల్, కొత్తగూడెం
9966764010

## శిరీష ఘటనపై అసెంబ్లీలో ఎమ్మెల్యే జారె ఆవేదన.



**అశ్వరావుపేట సెప్టెంబర్ 19 మీ వార్త ఆర్ సి వనమాల శ్రీనివాసరావు:** ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఊకె శిరీష ఘటనను అసెంబ్లీలో ప్రస్తావించారు. మహిళల భద్రతకు ప్రభుత్వం మరింత కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు ఉద్యోగాల కోసం పట్టణ ప్రాంతాలకు వెళ్తున్న మహిళలు యువతుల భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. మహిళలకు ఎక్కడైనా భద్రత కల్పించే విధంగా రక్షణ చర్యలను బలోపేతం చేయాలని అన్నారు .శిరీషపై జరిగిన ఘటన తీవ్ర ఆవేదన కలిగించిందని పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. మహిళలపై దాడులకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు నిందితులకు వేగంగా విచారణ జరిపి కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని అసెంబ్లీలో విజ్ఞప్తి చేశారు.

బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలిచి అవసరమైన సహాయాన్ని అందించాలని కోరారు

ఆదివాసీ గ్రామీణ ప్రాంతాల మహిళల భద్రతపై ప్రత్యేక కార్యాచరణ రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు.

ఉద్యోగాల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లే మహిళలకు అత్యవసర సమయంలో తక్షణ సహాయం అందేలా వ్యవస్థ ఉండాలని సూచించారు. మహిళల భద్రత విషయంలో పోలీసు యంత్రాంగం మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు. శిరీష కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలవాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు

మహిళల రక్షణ భద్రతకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొన్నారు.

## బండారు దత్తాత్రేయతో డాక్టర్ భట్టు నాగేశ్వరరావు భేటీ.

- బడుగు, బలహీన వర్గాలు, యువతకు అవకాశాలపై సానుకూల స్పందన.



**కామేపల్లి సెప్టెంబర్ 19 మీ వార్త ప్రతినిధి:** హిమాచల్ ప్రదేశ్, హర్యానా రాష్ట్రాల మాజీ గవర్నర్, బీజేపీ సీనియర్ నాయకులు బండారు దత్తాత్రేయను భారత ప్రభుత్వ టెలికమ్యూనికేషన్ హైదరాబాద్ అడ్వైజరీ కమిటీ సభ్యులు, బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ భట్టు నాగేశ్వరరావు వారి స్వగృహంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తాజా రాజకీయ పరిణామాలు, పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణపై సుదీర్ఘంగా చర్చించారు. ముఖ్యంగా హరిజన, గిరిజన, బడుగు, బలహీన వర్గాలకు చెందిన నాయకులు, పార్టీ కోసం కష్టపడుతున్న యువతకు మరిన్ని అవకాశాలు కల్పించాల్సిన అవసరాన్ని డాక్టర్ భట్టు నాగేశ్వరరావు దత్తాత్రేయ దృష్టికి తీసుకెళ్లారు. ఈ అంశాలపై దత్తాత్రేయ సానుకూలంగా స్పందించి, రాష్ట్ర, కేంద్ర నాయకత్వం దృష్టికి తీసుకెళ్లే దిశగా మార్గదర్శనం చేస్తామని చెప్పడం పట్ల డాక్టర్ భట్టు నాగేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. సానుకూలంగా స్పందించి, ప్రోత్సాహాన్ని అందించిన దత్తాత్రేయ కు కృతజ్ఞతలు తెలిపారు.

అనంతరం దత్తాత్రేయ కు పుష్పగుచ్చం అందించి శాలువాతో సత్కరించారు. సీనియర్ల అనుభవం... యువతకు ప్రోత్సాహం... బడుగు, బలహీన వర్గాలకు అవకాశాలు --- బలమైన నాయకత్వానికి ఇవే బాటలు" అని డాక్టర్ భట్టు నాగేశ్వరరావు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## స్నేహితురాలి కుటుంబానికి ఆపన్నహస్తం.



**కామేపల్లి, సెప్టెంబర్ 19 మీ వార్త ప్రతినిధి:** ఆపద సమయంలో స్నేహితురాలి కుటుంబానికి అండగా నిలిచి మానవత్వాన్ని చాటుకున్నారు. కామేపల్లి మండలం ముచ్చర్ల--జాస్తిపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2005--2006 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థులు అదే బ్యాచ్‌కు చెందిన సఫియా భర్త నాగుల్ మీరా ఇటీవల గుండెపోటుతో మృతి చెందడంతో ఆమె కుటుంబం కష్టాల్లో పడింది. ఈ విషయం తెలుసుకున్న సఫియా పాత క్లాస్‌మేట్స్ స్పందించి, తమ స్నేహితురాలి కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలవాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా క్లాస్‌మేట్స్ అందరూ కలిసి రూ.50,000 ఆర్థిక సహాయాన్ని సఫియా కుటుంబానికి అందజేశారు. కష్టకాలంలో తమ వంతు సహాయం అందించడం ద్వారా స్నేహబంధం, మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా మిత్రులు మాట్లాడుతూ.. స్నేహితురాలి కుటుంబం ఆపదలో ఉన్నప్పుడు అండగా నిలవడం తమ బాధ్యతగా భావించామని తెలిపారు. ఎన్నేళ్లు గడిచినా తమ మధ్య ఉన్న స్నేహబంధం అలాగే కొనసాగుతోందని, కష్టసమయంలో ఒకరికొకరు తోడుగా నిలవడమే నిజమైన స్నేహానికి నిదర్శనమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఎన్. నాగరాజు, సిహెచ్ తిరుమలరావు, ఏ. నాగరాజు, జి .సతీష్, హరీష్, సంతోషి, పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ నుంచి కరీంనగర్‌కు ఇకపై 40 నిమిషాల్లోనే వెళ్లొచ్చు!

ఇప్పటి వరకు 72 కిలోమీటర్ల దూరం 2 వరసల మార్గం, గంటన్నర సమయం, ఎన్నో సమస్యల మధ్య ప్రయాణం. కట్ చేస్తే ప్రస్తుతం 68 కిలోమీటర్లకు తగ్గిన దూరం, 4 లేన్లతో మార్గం, 40 నిమిషాలే ప్రయాణ సమయం! కీలక నగరాలైన వరంగల్-కరీంనగర్ మధ్య నిర్మించిన జాతీయ రహదారి 563 ప్రత్యేకతలు ఇవి. నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును చేపట్టింది. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ముస్తాబవుతున్న ఈ నేషనల్ హైవే త్వరలోనే పూర్తిస్థాయిలో అందుబాటులోకి రానుంది. ఫలితంగా రెండు నగరాల మధ్య ఎలాంటి ఇబ్బంది లేకుండా వాహనాల రాకపోకలు సాగనున్నాయి. మరి ఈ హైవేలో ఇంకా ఎలాంటి ప్రత్యేకతలు ఉన్నాయి? రహదారి భద్రతా ప్రమాణాలు ఏ మేరకు అమలు చేయనున్నారో పూర్తి వివరాలు తెలుసుకుందాం.

**అత్యాధునిక రవాణా వ్యవస్థల ఏర్పాటు**

రాష్ట్రంలో సూపర్ ఫాస్ట్ వేగంతో ప్రయాణించే మరో జాతీయ రహదారి త్వరలోనే అందుబాటులోకి రానుంది. వరంగల్-కరీంనగర్ మధ్య కొత్తగా నిర్మించిన ఎన్?హెచ్-563 రహదారిపై త్వరలోనే వాహనాలు పరుగులు పెట్టనున్నాయి.

# రావిగూడెం బాలికల ఘన విజయం..

- మండల స్థాయి కబడ్డీ పోటీల్లో ప్రథమ స్థానం.
- బోదుల బండ..

**నేలకొండపల్లి సెప్టెంబర్ 19 మీ వార్త ఆర్ సి:** నేలకొండపల్లి మండల స్థాయి బాలికల కబడ్డీ పోటీల్లో రావిగూడెం ఉన్నత పాఠశాల జూనియర్ బాలికల జట్టు అద్భుత ప్రదర్శనతో ఘన విజయం సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది. ఇటీవల బోదుల బండలో ఈ క్రీడా పోటీలు నిర్వహించారు. బాలికల విజయ యాత్రను అభినందిస్తూ రావి గూడెం ఉన్నత పాఠశాలలో ప్రత్యేకంగా ఒక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు బి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ. క్రీడలు కేవలం శారీరక వికాసానికే కాకుండా, మానసిక ఉల్లాసానికి విద్యార్థుల్లో క్రమశిక్షణను పెంపొందించడానికి ఎంతగానో దోహదపడతాయని కొనియాడారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గ్రామ సర్పంచ్ బోయిన వేణు విజేతలకు ట్రోఫీలు, మెడల్స్ అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులను కబడ్డీలో తీర్చిదిద్ది, ఈ విజయానికి కారకులైన పాఠశాల పిఈటి (పెట్టు టి.నాగరాజు ని ఈ సందర్భంగా సర్పంచ్, ప్రధానోపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ అభినందన సభలో పాఠశాల ఉపాధ్యాయులు సుంత రమోని, నాగార్జున, సత్యనారాయణ, రాజు, నాగేశ్వరరావు, తిరుమల



ప్రసాద్, మాధవి లత విద్యార్థులు పాల్గొని విజేతలకు హర్షధ్వానాలు తెలిపారు.

# అర్హులైన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు.

- 22 ఏ అంశంపై బీఆర్ఎస్ నాయకుల తప్పుడు ప్రచారం ను తిప్పికొట్టాలి.
- మంత్రి క్యాంపు కార్యాలయం ఇంచార్జీ తుంబూరు దయాకర్ రెడ్డి.

**నేలకొండపల్లి సెప్టెంబర్ 19 మీ వార్త ఆర్ సి:** అర్హులైన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు ను ప్రభుత్వం మంజూరు చేస్తుందని మంత్రి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జీ తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కోన్నారు. నేలకొండపల్లి మండల కేంద్రంలోని క్యాంపు కార్యాలయం లో శనివారం మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన 136 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇందిరమ్మ ప్రభుత్వం లో పేదోడి సొంతింటి కల ను నేరవేర్చేందుకు ఇళ్ల ను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. 22 ఏ అంశం పై బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారం ను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. వర్షాభావ పరిస్థితులలో రైతులకు ఇబ్బందులు కలగకుండా మంత్రి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని రిజర్వాయర్ ద్వారా నీరు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు, మండల పార్టీ అధ్యక్షుడు కొడాలి గోవిందరావు, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ లు వెన్నపూసల సీతారాములు, శాఖమూరి రమేష్, నాయకులు నెల్లూరి భద్రయ్య, య.వెంకన్న, బొందయ్య. జెర్రిపోతుల సత్యనారాయణ, పాకనాటి కన్నారెడ్డి, మేకల వెంకటేశ్వర్లు, కొమ్మూరి నరేష్, చెరుకుపల్లి రాజేష్, కర్ల ఆశోక్, ఇరగదిండ్ల నాగరాజు, యడవల్లి నాగరాజు,



రాధాకృష్ణమూర్తి, కడియాల నరేష్ వివిధ పంచాయతీల సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.

# గరిడేపల్లి పాఠశాల విద్యార్థులకు ఐడి కార్డులు, బెల్టు, టై లను అందజేసిన మహబూబ్ రెడ్డి.

- అభినందించిన ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు.
- హర్షం వ్యక్తం చేసిన విద్యా ర్థులు, ఉపాధ్యాయులు.
- సర్పంచ్ కంసేలి, మహబూబ్ రెడ్డికి ఘన సన్మానం.
- పాఠశాల సమగ్ర అభివృద్ధికి తోడ్పడతాం.
- సర్పంచ్, యువ నేతలు బోడ రాజేష్, ధరావత్ ప్రసాద్.
- గరిడేపల్లి పాఠశాలను అభివృద్ధి పథంలో నడిపిస్తున్న హెచ్ఎం.
- తోటమళ్ళ పవన్ అభినందనీయుడు.




**కామేపల్లి సెప్టెంబర్ 19 మీ వార్త ప్రతినిధి:** కామేపల్లి మండలం గరిడేపల్లి గ్రామంలో ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు స్థానిక గ్రామీణ వైద్యుడు, గ్రామీణ వైద్యుల సహాయక సంఘం మండల ప్రధాన కార్యదర్శి లేతాకుల మహబూబ్ రెడ్డి- అరుణ దంపతులు శనివారం స్వచ్ఛందంగా గుర్తింపు కార్డులు, బెల్టు, టైలను పంపిణీ చేశారు. పాఠశాలలో నిర్వహించిన పేరెంట్స్ టీచర్స్ సమావేశం లో సర్పంచ్ ధరావత్ కంసేలి, ఎవిపిసి ఛైర్మన్ హచ్చిమి, హెచ్ఎం తోటమల్ల పవన్, మండల యువ నేతలు బోడ రాజేష్, ధారావత్ ప్రసాద్ చేతుల మీదుగా వాటిని పంపిణీ చేశారు. మహబూబ్ రెడ్డి దంపతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విద్యార్థులకు అవసరమైన గుర్తింపు కార్డులు, బెల్టు, టైలను అందజేసినందుకు వారిని అభినందించారు. వారి దాతృత్వాన్ని ప్రశంసించారు. సర్పంచ్ కంసేలి, ఆర్ఎంపీ మహబూబ్ రెడ్డిని శాలువా కప్పి విద్యార్థుల తల్లిదండ్రు లు, ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. పాఠశాల సమగ్ర అభివృద్ధిలో, విద్యార్థులు, ఉపాధ్యాయులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు తమ వంతుగా కృషి చేస్తామని యువ నేతలు బోడ రాజేష్ నాయక్, ధరావత్ ప్రసాద్ నాయక్ స్పష్టం చేశారు. గ్రామస్తులతో మమేకమవు తూ పాఠశాల అభివృద్ధిలో అందరినీ భాగస్వాములను చేసి ఆదర్శంగా నిలిచి ప్రగ తి పథంలో పయనిస్తున్న పాఠశాల హెచ్ఎం తోటమల్ల పవన్ ను వారు అభినందించారు. హెచ్ఎం, ఉపాధ్యాయుల పనితీరు, వారి కృషి పట్టుదలను ప్రశంసించారు. పండుగ వాతావరణం లో నిర్వహిం చిన ఈ కార్యక్రమంలో భట్టు రవీందరు, ఆశా కుమారి, తిరుమల దేవి , అంగన్వాడి టీచర్లు, సిబ్బంది, వైద్య సిబ్బంది, పిల్లలు, వారి తల్లిదండ్రులు, గ్రామస్తులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# బాధ్యతగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి

- నాటిన మొక్కలను సంరక్షించాలి
- కామేపల్లి మండలం లో అన్ని పాఠశాలల్లో "ఏక్ పెడ్ మా కే నామ్" కార్యక్రమం
- ఎంఈఓ గుగులోత్ వెంకట్

**కామేపల్లి, సెప్టెంబర్ 19 మీ వార్త ప్రతినిధి :** కామేపల్లి మండలం లో అన్ని పాఠశాలల్లో "ఏక్ పెడ్ మా కే నామ్" కార్యక్రమం ను శనివారం నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించడం, విద్యార్థుల్లో మొక్కల పెంప కంపై అవగాహన కల్పించేందుకు అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో "ఏక్ పెడ్ మా కే నామ్" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. మండల వ్యాప్తంగా సుమారు 2,000 మొక్కలను పాఠశాలల ప్రాంగణాల్లో నాటారు. మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణ బాధ్యతను విద్యార్థులు పాఠశాల సిబ్బంది తీసుకునేలా ఎంఈఓ జి.వెంకట్, హెచ్ఎం లు అవగాహన కల్పించారు. పాఠశాల ఆవరణలను పరిశుభ్రంగా, పచ్చదనంతో ఆహ్లాదకరమై న వాతావరణంగా తీర్చిదిద్దేందుకు ప్రతి పాఠశాలలో మొక్కలను నిరంతరం సంరక్షించాలని సూచించారు. "ఒక మొక్కను నాటడం మాత్రమే కాకుండా, దానిని పెంచి సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. పచ్చని పాఠశాలలు -- ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు పునాది" అని ఎంఈఓ వెంకట్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన మండలంలోని అన్ని పాఠశాలల




ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బందికి విద్యాశాఖ తరఫున ఎంఈఓ అభినందనలు తెలిపారు.

# బూసిగుట్ట తండా ప్రాథమిక పాఠశాలలో ఘనంగా అమ్మ పేరుతో మొక్క కార్యక్రమం..

- అనంతరం పాఠశాల కమిటీ సమావేశం బూసిగుట్ట తండా (అజయ్ తండా).

**నేలకొండపల్లి సెప్టెంబర్ 19 మీ వార్త ఆర్ సి:** నేలకొండపల్లి:మండల పరిధిలోని బూసిగుట్ట తండా (అజయ్ తండా) ప్రాథమిక పాఠశాల ఆవరణలో శనివారం నాడు అమ్మ పేరుతో మొక్క కార్యక్రమాన్ని అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా పాఠశాల ప్రాంగణంలో పలు రకాల మొక్కలను నాటారు.ఈ కార్యక్రమం అనంతరం పాఠశాల ఆవరణలో పేరెంట్స్ కమిటీ (విద్యా కమిటీ) సమావేశాన్ని నిర్వహించారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి.సర్పంచ్ తేజావత్ శివాజీ. ఈ సమావేశంలో గ్రామ సర్పంచ్ తేజావత్ శివాజీ మాట్లాడుతూ.పచ్చని చెట్లతోనే ఆహ్లాదకరమైన వాతావరణం సిద్ధిస్తుందని,ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు.ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకే పంపాలన్నారు. పాఠశాల అభివృద్ధికి, మౌలిక వసతుల కల్పనకు గ్రామ పంచాయతీ తరపున పూర్తి సహకారం అందిస్తామని సర్పంచ్ హామీ ఇచ్చారు.తల్లిదండ్రుల భాగస్వామ్యంతోనే విద్యార్థుల ప్రగతి హెచ్ఎం బానోతు రామారావుపాఠశాల ప్రధానోపాధ్యాయులు (హెచ్ఎం) బానోతు రామారావు మాట్లాడుతూ. విద్యార్థుల విద్యా ప్రమాణాల మెరుగుదలలో తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు.ప్రతి నెల ఇలాగే కమిటీ సమావేశాలు నిర్వహించి పాఠశాల ప్రగతిని సమీక్షించుకుంటామని చెప్పారు. విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు విద్యా కమిటీ, ఉపాధ్యాయులు సమన్వయంతో పని చేయాలని కోరారు.కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పూల్ సింగ్,విద్యా కమిటీ చైర్మన్ భూక్య సక్కుబాయి, సెక్రటరీ దినేష్ కుమార్,




గ్రామ పెద్దలు తేజావత్ నరేష్, ఆశా వర్కర్ బానోత్ విజయ, రామదీపిక, బానోత్ కవిత, ఫీల్డ్ అసిస్టెంట్ బానోత్ వెంకటేశ్వర్లు, వార్డు మెంబర్ తేజావత్ కోటమ్మ, పాఠశాల సిబ్బంది నాగేశ్వరావు,కొండ మరియు వాలంటీర్ సల్మా లతో పాటు పెద్ద సంఖ్యలో విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# 136 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ.





- రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి చొరవతో మంజూరు.
- లబ్ధిదారులకు అందజేసిన మంత్రి పొంగులేటి ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి.

**నేలకొండపల్లి సెప్టెంబర్ 19 మీ వార్త ఆర్ సి:** నేలకొండపల్లి పేదలకు మెరుగైన వైద్యం అందించడంతో పాటు, ఆర్థికంగా అండగా నిలిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా సహాయం అందిస్తోందని తుంబూరు దయాకర్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సిఫారసుతో మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను శనివారం నేలకొండపల్లిలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 136 మంది లబ్ధిదారులకు మంత్రి ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి చెక్కులను అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రుల్లో అత్యవసర వైద్యం చేయించుకున్న పేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. పేదల వైద్య ఖర్చుల భారాన్ని తగ్గించేందుకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని తెలిపారు.

**అర్హు లందరికీ సంక్షేమ ఫలాలు.**

అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నామని దయాకర్‌రెడ్డి తెలిపారు. నేలకొండపల్లి మండలంలో త్వరలోనే ఇళ్ల కేటాయింపు ప్రక్రియ పూర్తవుతుందని పేర్కొన్నారు. వర్షాభావ పరిస్థితులు నెలకొన్నప్పటికీ పంటలు సాగు చేపట్టిన రైతులకు ఇబ్బందులు కలగకుండా పాలేరు రిజర్వాయర్ ద్వారా సాగునీరు అందించినట్లు చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందించడమే మంత్రి పొంగులేటి లక్ష్యమని వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొడాలి గోవిందరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు బొందయ్య, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మామిడి వెంకన్న, పలువురు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# భద్రాచలంలో జరగనున్న వినాయక నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలి





- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్.
- భక్తులకు ఏటువంటి ఇబ్బందులు కలుగకుండా అన్నీ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి.
- శ్రీసీతారామచంద్ర స్వామీ దేవాలయ ఆలయ పునః నిర్మాణాలు నాణ్యతతో సకాలంలో పూర్తిచేయాలిలి
- దేవాలయంలో నిర్మాణాలు భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట్ తో కలిసిన పరిశీలించిన జిల్లా కలెక్టర్.

భద్రాచలం పట్టణంలో వినాయక నిమజ్జన కార్యక్రమం విజయవంతంగా, శాంతియుతంగా, సురక్షితంగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు చేపెట్టాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు.శనివారం భద్రాచలం గోదావరి నది తీర ప్రాంతంలో నిమజ్జన ఘాట్‌ల వద్ద జరుగుతున్న నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. నిమజ్జనానికి లాంచీలు బారికేడింగ్, లైటింగ్, సీ.సీ కెమెరాల పర్యవేక్షణ, తాగునీరు, వైద్య బృందాలు, గజ ఈతగాళ్లు  వంటి అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు జిల్లా కలెక్టర్ వివరించారు. నదీ తీర ప్రాంతంలో ఎటువంటి అపశృతి జరగకుండా విస్తృతంగా, భద్రతతో కూడిన రక్షణ చర్యలు చేపట్టాలని భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట్ , డీఎస్పీ అరుణ్ కుమార్ లకు సూచించారు. ఈ నెల 24,25,26 వ తేదీల్లో జరిగే నిమజ్జనానికి పోలీస్,రెవెన్యూ, రవాణా,వైద్య ఆరోగ్య,అగ్నిమాపక, అటవీ, ఇరిగేషన్, దేవాదాయ, పంచాయతీ శాఖల అధికారులు, సిబ్బంది ఎప్పటికప్పుడు పర్యవేక్షించి ఉన్నతాధికారులకు సమాచారం అదించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతో పాటు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు వినాయక నిమజ్జనానికి భద్రాచలం రానున్నారని తెలిపారు.నిర్దేశించిన ప్రదేశాలలోనే వినాయక నిమజ్జనం చేయాలని,ప్రణాళికా బద్ధంగా పనిచేసేలా అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. వాహనాలను నిర్దిష్ట పార్కింగ్ ప్రాంతాల్లోనే నిలపాలని, చిన్నపిల్లలు, వృద్ధులు, మహిళలు నదీ ఘాట్ ప్రాంతంలో జాగ్రత్తలు పాటించాలని భక్తులకు సూచించారు. మద్యం సేవించి నిమజ్జన కార్యక్రమాలకు రాకూడదని, విగ్రహాల నిమజ్జనం క్రమపద్ధతిలో జరగాలని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. భక్తులకు, గణేశ మండపాల నిర్వాహకులు వినాయక విగ్రహాల ఊరేగింపులో భక్తులు క్రమశిక్షణతో వ్యవహరించాలని, పెద్ద సంఖ్యలో గుంపులు ఏర్పడి అల్లర్లు చేయకుండా శాంతియుతంగా ఊరేగింపులు నిర్వహించాలన్నారు. ఊరేగింపుల సమయంలో డీ.జేలు, అధిక శబ్దపూరిత మ్యూజిక్ వాడకూడదని, ట్రాఫిక్‌కు ఆటంకం కలిగించకుండా మున్సిపల్, పోలీస్ శాఖల సూచనల మేరకు మాత్రమే ఊరేగింపులు కొనసాగించాలన్నారు.జిల్లా ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో, క్రమశిక్షణతో, శాంతియుతంగా వినాయక నిమజ్జన కార్యక్రమం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. అనంతరం  దేవాలయంలో జరుగుతున్న అభివృద్ధి పున నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు.ఉత్తర ద్వార దర్శనం, చిత్రకూట మండపం పరిసరాలను,గోశాల ప్రాంతాన్నీ,అన్నదాన సత్రం,విస్తా కాంప్లెక్స్, శివాలయానికి వెళ్లే మార్గం, రామాలయంలో జరుగుతున్న పలు అభివృద్ధి  పనులు మాడవీధులను, పరిసర ప్రాంత అభివృద్ధి నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అభివృద్ధికి సంబంధించిన వివరాలను సంబంధిత అధికారుల నుంచి  అడిగి తెలుసుకున్నారు. కాంట్రాక్టర్స్ ను ఆలయ నిర్మాణ పనులు సకాలంలో పూర్తయ్యేలా చూడాలని తెలియజేసారు.ఎటువంటి నాణ్యతా లోపాలు లేకుండా, దశాబ్దాల కాలం పాటు నిర్మాణాలు ప్రతిష్టంగా ఉండేలా చూసుకోవాలని స్పష్టం చేశారు. గోదావరి పుష్కరాల ప్రారంభంలోపు గోదావరి పరివాహక ప్రాంతంలో గల గోదావరి ఘాట్లు నిర్మాణాలు అభివృద్ధి పనులు పూర్తిచేసేలా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం సర్పంచ్ పూనం కృష్ణ,డీఎస్పీ అరుణ్ కుమార్,పంచాయతీ ఈ.ఓ శ్రీనివాస్ రావు, దేవాలయ ఈ.వో దామోదర్ రావు,ఎం.వీ.ఐ సంఘం వెంకట పుల్లయ్య ఇరిగేషన్ ఏ.ఈ.ఈ లు రవితేజ, గణేష్, ఐ.టీ.సీ  ప్రతినిధులు చెంగల్ రావు, దుర్గాప్రసాద్, వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## రామన్నపాలెంలో గణనాథుని ఊరేగింపు అంగరంగ వైభవంగా ఊరేగింపు.



**సత్తుపల్లి సెప్టెంబర్ 19మీ వార్త అర్ సి:** వేంసూరు మండలం రామన్నపాలెం గ్రామంలో శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ తల్లి గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణనాథుని ఊరేగింపు కార్యక్రమాన్ని శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ ఊరేగింపులో గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.డప్పులు, మేళతాళాలు, భక్తుల నినాదాలతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. యువత, మహిళలు, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని గణనాథుని ఊరేగింపును విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కృష్ణకుమారి వరప్రసాద్ పాల్గొని గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామ ప్రజలతో కలిసి ఊరేగింపులో పాల్గొన్నారు. గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, యువత మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు సహకరించిన గ్రామ ప్రజలకు ఉత్సవ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## చేయూత పెన్షన్ దరఖాస్తుదారుల పరిశీలన.

**కారేపల్లి సెప్టెంబర్ 19 మీ వార్త ప్రతినిధి:** సింగరేణి మండలంగాదెపాడు గ్రామపంచాయతీ పరిధిలోని గాదెపాడు ఒడ్డుగూడెం చర్లపల్లి గ్రామాలలోని వితంతువులు ఒంటరి మహిళలు వికలాంగులు  దరఖాస్తు చేసుకున్న వారి అప్లికేషన్లను క్షేత్ర పరిశీలన శనివారం నిర్వహించారు.స్పెషల్ ఆఫీసర్ ఇరిగేషన్ ఏఈ రాజీవ్ గాంధీ  వచ్చి ఫిజికల్ వెరిఫికేషన్ నిర్వహించారు. సర్పంచ్ భూక్య రంజిత్ కుమార్ దగ్గరుండి 22 దరఖాస్తుదారుల్లో 20 మంది అప్లికేషన్లను పరిశీలించారు. చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గాదెపాడు గ్రామపంచాయతీ సర్పంచ్ రంజిత్ కుమార్ గ పంచాయతీ సెక్రెటరీ వాంకుడోత్ కుమార్ గపంచాయతీ సిబ్బంది తదితరులు ఉన్నారు.



## మద్దులపల్లి లో రహదారుల అభివృద్ధికి కృషి

- సర్పంచ్ పడిగ నాగమణి, ఉప సర్పంచ్ గద్దం వెంకటేశ్వర్లు

**కామేపల్లి, సెప్టెంబర్ 19  మీ వార్త ప్రతినిధి :**  కామేపల్లి మండలం మద్దులపల్లి గ్రామం లో  రహదారుల అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నట్లు ఆ పంచాయతీ సర్పంచ్ పడిగ నాగమణి, ఉప సర్పంచ్ గద్దం వెంకటేశ్వర్లు శనివారం తెలిపారు.గ్రామం లో  రహదారులపై గ్రావెల్ పోసి చదును చేసి అభివృద్ధి పరచడం జరిగిందన్నారు. అదే విధంగా మోరీలు కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మద్దులపల్లి సమగ్ర అభివృద్ధి, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా కృషి చేస్తున్నట్టు తెలిపారు.తమ కృషికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.అందరి సహకారం కృషి వల్లనే లక్ష్యం సిద్ధిస్తుందని ఈ సందర్భంగా వారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు జానపాటి వీరన్న,కాట్రాల కోటయ్య, గ్రామ పెద్దలు సామ మోహన్ రెడ్డి,పోలేబోయిన శ్రీను తదితరులు పాల్గొన్నారు.





## జన్వాడ ఫాంహౌస్.. నాలాపై కట్టిన అక్రమ నిర్మాణమే: కాంగ్రెస్ ఎంపీలు

**జన్వాడ ఫాంహౌస్ ను పరిశీలించిన కాంగ్రెస్ ఎంపీలు**

**ఈ ఫాంహౌస్ నిర్మాణానికి అనుమతులు లేవన్న ఎంపీ చామల**

**అసలు యజమాని ఎవరనే దానిపై అనుమానాలు ఉన్నాయని వ్యాఖ్య**



రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలం జన్వాడలోని వివాదాస్పద ఫాంహౌస్‌ను (కేటీఆర్ ఫాంహౌస్ గా ఆరోపణలు) కాంగ్రెస్ పార్టీకి చెందిన పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యుల బృందం ఈరోజు నేరుగా పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. బీఆర్ఎస్ కార్యకర్తలు నిరసనకు దిగి కాంగ్రెస్ బృందాన్ని అడ్డుకునేందుకు ప్రయత్నించడంతో పోలీసులు రంగంలోకి దిగి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. ఈ పరిశీలన అనంతరం మాట్లాడిన నాగర్ కర్నూలు ఎంపీ మల్లు రవి, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి... జన్వాడ ఫాంహౌస్ నిర్మాణానికి ఎలాంటి అనుమతులు లేవని, మురుగునీటి కాలువ (నాలా) పైనే ఈ అక్రమ నిర్మాణాన్ని చేపట్టారని సంచలన ఆరోపణలు చేశారు. ఇంత పెద్ద ఎత్తున నిబంధనలకు విరుద్ధంగా విస్తరించిన ఈ ఫాంహౌస్ భూముల వెనుక పెద్ద ఎత్తున అక్రమాలు దాగి ఉన్నాయని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి విమర్శించారు. కేటీఆర్ స్నేహితుడైన ప్రదీప్ రెడ్డి పేరుతో ఈ భూములు ఉన్నప్పటికీ, అసలు యజమానులెవరనే దానిపై అనేక అనుమానాలు ఉన్నాయన్నారు. గతంలో సత్యం రామలింగరాజుకు చెందిన భూముల్లోనే ఈ ఫాంహౌస్ నిర్మించారని, శతబిష ఆగ్రో ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ పేరుతో ఉన్న ఈ స్థలాల్లో కేటీఆర్ అర్ధాంగి శైలిమతో పాటు ఆయన అత్తగారి పేరిట కూడా భూములు ఉన్నాయని ఆరోపించారు.

## హెచ్ఐవీ/ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమాలు

## పోలూరి రాము కళాబృందం కళా జాతర.





**భద్రాది కొత్తగూడెం :** కొత్తగూడెం మరియు పాల్వంచ నవభారత్ సెంటర్ ప్రాంతాల్లో తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆధ్వర్యంలో, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ సహకారంతో హెచ్ఐవీ/ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. కొత్తగూడెంలోని పోస్ట్ ఆఫీస్ సెంటర్ లేబర్ అడ్డా మరియు పాల్వంచ నవభారత్ సెంటర్ ప్రాంతాల్లో పోలూరి రాము జానపద కళాబృందం ఆధ్వర్యంలో కళాజాత కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాకారులు ఆటపాటల ద్వారా హెచ్ఐవీ ఎలా సంక్రమిస్తుంది, హెచ్ఐవీ రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, లైంగిక వ్యాధుల లక్షణాలు మరియు వాటి ప్రాముఖ్యత గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే 1097 టోల్‌ఫ్రీ నంబర్,ఌ= స్కానర్ మరియు ౘవశ్రీట =అంని౸ాంంవంంఎవత్ వంటి హెచ్ఐవీ సంబంధిత సేవల గురించి ప్రజలకు వివరించారు. అనుమానం ఉన్న వారు సమీపంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో హెచ్ఐవీ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ప్రసాద్ గారు పర్యవేక్షించారు. కార్యక్రమంలో స్టేట్ రిసోర్స్ పర్సన్ లింగస్వామి గారు, ౘవఎబతీవ చీ+ూ ప్రాజెక్ట్ మేనేజర్ పి. నాగేంద్రబాబు గారు, ౘ=ఔం బిందు, స్రవంతితో రాజ్యలక్ష్మి రజితపాటు కళాబృందం సభ్యులు రాంబాబు, గురవయ్య, పృథ్వి, ఉపేందర్, అమ్మ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల ద్వారా ప్రజల్లో హెచ్ఐవీ/ఎయిడ్స్‌పై ఉన్న అపోహలను తొలగించి, హెచ్ఐవీ నివారణ, ముందస్తు పరీక్షలు మరియు ఆరోగ్య సేవల వినియోగంపై అవగాహన కల్పించారు.

## ఇ ఎల్.వి ఫౌండేషన్ భాస్కర్ ఆధ్వర్యంలో చౌటుప్పల్ లో మెగా జాబ్ మేళా

**చౌటుప్పల్ :** ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ డా.ఇరుగదిండ్ల భాస్కర్ యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్‌లో మున్సిపల్ పరిది లక్కారంలోని వివిఆర్ గార్డెన్ లో శనివారం ఈఎల్‌వీ భాస్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళాను ఈ ఎల్ వి ఫౌండేషన్ చైర్మన్ డా:ఇరుగుదిండ్ల భాస్కర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ మేళాకు 75కు పైగా కంపెనీలు హాజరై ఇంటర్వ్యూలు నిర్వహించగా 3000 మంది అభ్యర్థులు హాజరవ్వగా .. 500 మందికి పైగా అభ్యర్థులు ఉద్యోగాలు సాధించారు. వివిధ ప్రైవేట్ సంస్థలు,కంపెనీల ప్రతినిధులు పాల్గొని అర్హత కలిగిన అభ్యర్థులను ఎంపిక చేశారు.యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఈఎల్‌వీ ఫౌండేషన్ చేపడుతున్న కార్యక్రమాలను పలువురు అభినందించారు.ఈ సందర్భంగా ఈఎల్‌వీ భాస్కర్ మాట్లాడుతూ.. యువతలో ఉన్న ప్రతిభను గుర్తించి వారికి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు భవిష్యత్తులోనూ మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు,ఈ ఎల్ వి భాస్కర్ టీం,తదితరులు,పాల్గొన్నారు.

## రైతులను ఆదుకోకపోతే ఉద్యమాలు ఉధృతం..

**కేంద్రం రూ.30 వేల కోట్ల కరువు ప్యాకేజీ ప్రకటించాలి: సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ**



**సూర్యాపేట :** ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులతో రాష్ట్రవ్యాప్తంగా రైతులు తీవ్రంగా నష్టపోయారని, కేంద్రం వెంటనే రూ.30 వేల కోట్ల ప్రత్యేక కరువు ప్యాకేజీ ప్రకటించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ డిమాండ్ చేశారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎంవీఎన్ భవన్‌లో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో దాదాపు 50 శాతం పంటలు ఎండిపోయాయని పేర్కొంటూ, పంట నష్టాన్ని అంచనా వేసేందుకు కేంద్రం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని కోరారు. నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరానికి రూ.25 వేల పరిహారం, కనీసం 14 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా, రిజిస్ట్రేషన్‌తో సంబంధం లేకుండా పంట బోనస్ అందించాలని డిమాండ్ చేశారు. కరువు కారణంగా వ్యవసాయ కూలీలు ఇబ్బందులు పడుతున్నందున ఉపాధి హామీ పథకం కింద ఏడాదికి 200 రోజుల పని కల్పించాలని కోరారు.22-ఏ భూముల వ్యవహారంపై సమగ్ర విచారణ కమిటీ ఏర్పాటు చేసి భూ ఆక్రమణలపై నిజానిజాలు వెలికితీయాలని, అక్రమంగా ఆక్రమించిన భూములను స్వాధీనం చేసుకుని పేదలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. పార్టీ ఫిరాయింపుల విషయంలో ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై అనర్హత వేటును స్వాగతిస్తున్నామని, పార్టీ మారిన ఇతర ఎమ్మెల్యేలపైనా చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని జాన్ వెస్లీ అన్నారు. సూర్యాపేట జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని, జాతీయ రహదారి-65 వెంట సూర్యాపేట మీదుగానే బుల్లెట్ ట్రైన్ అలైన్‌మెంట్‌ను కొనసాగించాలని కోరుతూ, ఆ ఉద్యమానికి సీపీఐ(ఎం) సంపూర్ణ మద్దతు ప్రకటించారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి మాట్లాడుతూ రైతులకు పరిహారం, ఇందిరమ్మ ఇళ్ల బిల్లుల చెల్లింపు, మహిళలకు ప్రకటించిన ఆర్థిక సహాయం, వ్యవసాయ కార్మికులకు హామీల అమలులో ప్రభుత్వం ఆలస్యం చేయరాదని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి, నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, ములకలపల్లి రాములు, చెరుకు ఏకలక్ష్మి, నాగరపు పాండు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో పీఎం విద్యాలక్ష్మిపై అవగాహన సదస్సు.





**ఖమ్మం, సెప్టెంబర్ 19,మీ వార్త ప్రతినిధి :**ఖమ్మంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో కెనరా బ్యాంక్ మమత రోడ్ బ్రాంచ్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకం పీఎం విద్యాలక్ష్మి పై దేశవ్యాప్త విద్యా రుణ అవగాహన సదస్సును విజయవంతంగా నిర్వహించారు. విద్యార్థినులు ఆర్థిక ఇబ్బందుల వల్ల ఉన్నత విద్యకు దూరం కాకూడదనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సదస్సులో కెనరా బ్యాంక్ మమత రోడ్ బ్రాంచ్ మేనేజరు ఏ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రతిభావంతులైన విద్యార్థినులు దేశంలోని ప్రముఖ ఉన్నత విద్యాసంస్థల్లో సీట్లు సాధిస్తే, ఎలాంటి గ్యారెంటీ పూచీకత్తు లేదా తాకట్టు లేకుండా పీఎం విద్యాలక్ష్మి పథకం కింద విద్యా రుణాలు పొందవచ్చని వివరించారు. ఈ రుణాల కోసం ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకునే విధానాన్ని, అర్హతలను మరియు వడ్డీ రాయితీ ప్రయోజనాలను విద్యార్థినులకు కూలంకషంగా వివరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బానోతు రెడ్డి, అధ్యాపక బృందం పెద్ద సంఖ్యలో విద్యార్థినులు పాల్గొన్నారు. మహిళా సాధికారతకు, విద్యార్థినుల ఉన్నత చదువులకు కెనరా బ్యాంక్ అందిస్తున్న ఈ సహకారాన్ని మరియు అవగాహన సదస్సును కళాశాల యాజమాన్యం అభినందించింది. ఈ కార్యక్రమంలో కెనరా బ్యాంక్ తరుపున కే. ప్రవీణ్ కుమార్ ఖమ్మం బ్రాంచ్ మేనేజర్, రోజా ఆఫీసర్, కెనరా బ్యాంక్, మమత రోడ్ బ్రాంచ్, ఖమ్మం పాల్గొన్నారు.

# ధశీసలాపురం చెరువు వద్ద గణేష్ నిమజ్జనం కు ఏర్పాట్లు

- వినాయక నిమజ్జనానికి పటిష్ట భద్రతా చర్యలు చేపట్టాలి
- దంసలాపురం చెరువు వద్ద గణేష్ నిమజ్జన ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్, సిపి





**ఖమ్మం, సెప్టెంబరు - 19,మీ వార్త ప్రతినిధి :**గణేష్ నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆదేశించారు.

శనివారం ఖమ్మం కార్పోరేషన్ పరిధిలోని దంసలాపురం చెరువు వద్ద గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పోలీస్ కమీషనర్ సునీల్ దత్, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వినాయక నిమజ్జనం పురస్కరించుకొని కావాలసిన సౌకర్యాలు, ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలపై అధికారులకు కలెక్టర్ దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో గణేష్ ఉత్సవాలను ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఘనంగా నిర్వహించేందుకు అన్ని సౌకర్యాలతో ఏర్పాట్లు జరుగుతున్నాయని అన్నారు. నిమజ్జనానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. చెరువులో నీటిమట్టం ఉన్నందున బారికేడింగ్, గజ ఈతగాళ్లు, క్రేన్లు, బోట్లు, రక్షణ పరికరాలను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. ప్రమాదకర ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి, పోలీసులతో నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని, రాత్రి నిమజ్జనాలకు తగిన లైటింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, ప్రవేశ-- నిష్క్రమణ మార్గాలను ముందుగానే సిద్ధం చేసి, అత్యవసర వాహనాలకు ఇబ్బంది లేకుండా చూడాలని తెలిపారు.ఎత్తు కలిగిన గణేష్ విగ్రహాలకు ఇబ్బందులు లేకుండా నిమజ్జన ప్రాంతాలకు తరలించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఇందుకోసం ప్రత్యేక రూట్, ట్రాఫిక్, పోలీసు బందోబస్తు, రవాణా ఏర్పాట్లు ముందుగానే చేయాలని ఆదేశించారు. భక్తులకు తాగునీరు, పారిశుద్ధ్యం, వైద్య సదుపాయాలు అందుబాటులో ఉంచాలని, నిమజ్జనం ప్రశాంతంగా, సురక్షితంగా జరిగేలా పోలీసు, రెవెన్యూ, మున్సిపల్, విద్యుత్, వైద్య, అగ్నిమాపక, నీటిపారుదల శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. వినాయక విగ్రహాల తరలింపు సమయంలో విద్యుత్ షాక్ ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. షార్ట్ సర్క్యూట్‌కు అవకాశం లేకుండా ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. నిమజ్జనాన్ని ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ స్వీయ నియంత్రణ పాటించాలని, ఉత్సవ కమిటీ సభ్యులు పోలీస్ అధికారులకు పూర్తిస్థాయిలో సహకరించాలని కలెక్టర్ కోరారు.ప్రతి నిమజ్జన పాయింట్ వద్ద మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని, 108 వాహనం, పాము కాటు మందులు అందుబాటులో ఉంచాలని అన్నారు. నిమజ్జన పాయింట్ల వద్ద షిఫ్టుల్లో పారిశుద్ధ్య సిబ్బందిని నియమించి నిరంతరం పరిశుభ్రత పాటించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

నిమజ్జన పాయింట్ల వద్ద క్రేన్లకు అదనపు డ్రైవర్లు, క్రేన్ మరమ్మతులు చేసే మెకానిక్‌లను అందుబాటులో ఉంచాలని అన్నారు. నిమజ్జనం రోజున ఉదయం 6 గంటలకే క్రేన్లు సిద్ధంగా ఉండేలా చూడాలని సూచించారు. విగ్రహాల తరలింపుకు అడ్డుగా వచ్చే చెట్టు కొమ్మలను ముందుగానే తొలగించాలని అన్నారు.నిమజ్జన పాయింట్ల వద్ద అవసరమైన మేరకు గజ ఈతగాళ్లను షిఫ్టుల వారీగా నియమించాలని, స్విమ్మర్లతో ముందుగానే చర్చించి వారికి విధుల షిఫ్ట్ వివరాలను తెలియజేయాలని అన్నారు.

గణేష్ విగ్రహాల నిమజ్జనానికి అవసరమైన రూట్ మ్యాప్‌ను ముందుగానే సిద్ధం చేయాలని, అన్ని శాఖలు, ఉత్సవ కమిటీలు సమన్వయంతో పనిచేసి గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య శాఖ అధికారి మల్లేశం, ఖమ్మం ఆర్డీవో శ్రీనివాస్, ఖమ్మం అర్బన్ తహసీల్దారు జయచందర్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పశువైద్యశాలను కామేపల్లి లోనే కొనసాగించాలని రైతులు ఆందోళన

- జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించిన రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి
- నూతన భవనం నిర్మించి ఇబ్బందులను తొలగించేందుకు కృషి చేస్తామని హామీ
- యధాతధంగా కామేపల్లి లోనే పశు వైద్యశాల కొనసాగింపు
- ఆందోళనను వీడిన రైతులు





**కామేపల్లి, సెప్టెంబర్ 19 మీ వార్త ప్రతినిధి :** కామేపల్లి మండల ప్రభుత్వ పశు వైద్యశాలను మండల కేంద్రం లోనే కొనసాగించాలని శనివారం ఆ వైద్యశాల ఎదుట రైతులు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు, మండలవాసులు ఆందోళన నిర్వ హించారు.శిథిలావస్థకు చేరి ప్రమాద భరితంగా ఉన్న పశువైద్యశాల భవనం సత్వరమే తొలగించి ప్రభుత్వం నూతన భవనం మంజూరు చేసి నిర్మించి ఇక్కట్లను తొలగించాలని డిమాండ్ చేస్తూ ఆందోళన నిర్వహించారు.భవనం శిథి లావస్థకు చేరిందని ఈ నేపథ్యంలో వేరే గ్రామానికి వైద్యశాలను తరలించవద్దని కోరారు.నూ తన భవనం మంజూరు అయ్యేంతవరకు వైద్య శాలను ఇక్కడే కొనసాగించాలని,అవసరమైతే అద్దె భవనం తీసుకోవాలని కోరారు.లేని ఎడల ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చ రించారు.రైతులు ఆందోళన చేస్తున్న విషయాన్ని తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి హుటా హుటిన ఇక్కడ కి చేరుకొని రైతులు, ప్రజా ప్రతినిధులు, మండలవాసులు, గ్రామస్తులు, వైద్య సిబ్బందితో మాట్లాడారు.యధాతధంగా మండల కేంద్రం లోనే వైద్యశాలను కొనసాగించా లని జిల్లా పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్, అసిస్టెంట్ డైరెక్టర్లతో ఫోన్లో మాట్లాడి అట్టి సమస్యను పరిష్కరించారు.ప్రభుత్వ పరంగా నూతన పశువైద్యశాల భవనమును మంజూరు చేసేందు కు కృషి చేయడం జరుగుతుందన్నారు.రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి భరోసా, అధికారుల హామీలతో రైతులు తమ ఆందోళనను విరమించారు.మండల కేంద్రం లోనే యధాతథంగా వైద్యశాలను కొనసాగించనుండడంతో రైతులు, పశువుల పెంపకం దారులు ఊపిరి పీల్చుకున్నారు.సమస్య పరిష్కారానికి కృషి చేసినందుకు వారు గోపాల్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ అజ్మీర బుల్లిహరి నాయక్, ఉప సర్పంచ్ అజ్మీర నాగమణి, ఆర్కే పురం సర్పంచ్ అజ్మీర్ ద్వాలి, ఉప సర్పంచ్ అజ్మీర బన్సీలాల్, కామేపల్లి మాజీ ఉపసర్పంచ్ రాయల లక్ష్మయ్య, మాజీ సర్పంచ్ అజ్మీర రామదాసు నాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గింజల నరసింహారెడ్డి,బిఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షులు అంతోటి అచ్చయ్య,బిజెపి మండల అధ్యక్షులు జర్పల రామారావు, జిల్లా ఉపాధ్యక్షులు భూక్య శ్రీను నాయక్, సీనియర్ పార్టీ నాయకులు భాగం రంగారావు, పోలూరి రామచంద్రయ్య,వార్డు సభ్యులు ఏనూటి శ్రీను,రైతులు బండి శ్రీను, దీవెల నరసింహారావు,తాటిపల్లి నరసింహారావు, కొర్ర రాములు, అజ్మీర కృష్ణ, సూదనపు కోటయ్య, భూక్య సీతారాములు, ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాలోత్ బావ్ సింగ్, దేవేండ్ల రామకృష్ణ, ముక్తి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.